ఆంధ్ర ప్రదేశ్

ఇంటర్మీడియట్ - రెండవ సంవత్సరం

ద్వితీయ భాష : భాగం-II

# తెలుగు వర్క్ బుక్

# జ్ఞానదీపిక



ఇంటర్మీడియట్ విద్యామండలి

ఆంధ్రప్రదేశ్, విజయవాడ

Gnaana Deepika - Work Book
Intermediate Second Year, Second Language
Telugu : Part II

Intermediate
Second Year

Telugu Part II
Work Book

First Print
Oct, 2020?

ALL RIGHTS RESERVED

* No part of this publiction may be reproduced, stored in a retriveval system or transmitted, in any form or by any means, electronic, mechanical, photocopying, recording or other wise without the prior permission of the publisher.
* This book is sold subject to the condition that it shall not, by way of trade, be lent, lesold, hird out or otherwise disposed of without the publisher's consent, in any from of binding or cover other than that in which it is published.
* The correct price of this publication is the price printed on this page, any revised price indicated by a number stamp or by a sticker or by any other means is incorrect and should be unacceptabel.

The Book has been Printed on ................................,
Title page ..............................................

........................... by Government of andhra Pradesh

Published by
Board of Intermediate Education, A.P. Vijayawada, Amaravathi

Laser Type Setting by
////////////////////////////////

Printed in India
at //////////////////////////////////////////////////////////////////

## ప్రధాన సంపాదకులు

**ఆచార్య మేడిపల్లి రవికుమార్**

బి.ఒ.ఎస్. చైర్మన్, తెలుగు అధ్యయన శాఖ
శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి.

## నిర్వాహక సంపాదకలు

**డా॥ టి. రాజారాం**

విశ్రాంత ప్రన్సిపాల్,
ప్రభుత్వ జూనియర్ కళాశాల
కల్యాణదుర్గం, అనంతపురం జిల్లా.

## రచయితలు

**డా॥ అరవ సుబ్రమణ్యం రెడ్డి**

తెలుగు అధ్యాపకులు,
ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు)
చంద్రగిరి, చిత్తూరు జిల్లా.

**శ్రీ జి. రామచంద్రరావు**

తెలుగు అధ్యాపకులు
ప్రభుత్వ జూనియర్ కళాశాల,
రేపల్లె, గుంటూరు జిల్లా.

**డా॥ బొమ్మినేని సుబ్బరత్నం**

తెలుగు అధ్యాపకులు,
కె.వై. ప్రభుత్వ జూనియర్ కళాశాల
మద్దిపాడు, ప్రకాశం జిల్లా.

**డా॥ పి. నీలవేణి**

తెలుగు అధ్యాపకులు
ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల
కడప.

**ఇంటర్మీడియట్ విద్యామండలి, ఆంధ్రప్రదేశ్**

కార్యదర్శి

ఇంటర్మీడియట్ విద్యామండలి, ఆంధ్రప్రదేశ్

**విద్యావిషయిక పరిశోధన,**

**శిక్షణ విభాగం (పాఠ్యపుస్తకాలు)**

# ముందుమాట

మనదేశంలో ఎన్ని భాషలున్నా, ప్రపంచంలో మరెన్ని భాషలున్నా మన మాతృభాష తెలుగు. మన మాతృభాషను మనం ప్రేమించడం అంటే మనల్ని మనం గౌరవించుకోవడమే. ఇంటర్ మీడియట్‌లో ఎందరో విద్యార్థులు మన మాతృభాష అయిన తెలుగును ద్వితీయ భాషగా స్వీకరించారు. వీరందరికీ ఇంటర్ మీడియట్ విద్యామండలి పక్షాన అభినందనలు తెలియ చేస్తున్నాం.

ఇంటర్ మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 'జ్ఞానపీఠం' పేరుతో తెలుగు పాఠ్యపుస్తకాన్ని అందించాము. అందులోని పాఠాలన్నీ విద్యార్థులను అలరిస్తున్నాయనీ, ఆలోచింప చేస్తున్నాయనీ, వారికి కావలసిన జ్ఞానాన్ని అందిస్తున్నాయనీ ఆశిస్తున్నాము.

ఈ విద్యా సంవత్సరం నుండి ఇంటర్ మీడియట్ విద్యామండలి సరికొత్త నిర్ణయం తీసుకొంది. ఇంటర్ మీడియట్ తెలుగు పాఠ్య పుస్తకాలలోని పాఠ్యాంశాలను మరికొంత సులభంగా, మరికొంత స్పష్టంగా కొన్ని అదనపు అంశాలను కలిపి వినూత్న లఘు ప్రశ్నావళి రూపంలో ఒక వర్క్ బుక్‌ను అందించాలని నిర్ణయించింది. ఇంటర్ మీడియట్ పూర్తి అయిన తరువాత వివిధ రకాల పోటీ పరీక్షలకు కూడా ఇది ఉపకరించాలన్నది విద్యామండలి ఉద్దేశం. ఇప్పుడు విద్యార్థుల చేతిలో ఉన్న 'జ్ఞానదీపిక' అదే!

పేరుకు తగ్గట్టుగానే ఈ 'జ్ఞానదీపిక' విద్యార్థుల్లో మరికొంత జ్ఞానాన్ని దీపింప చేయగలదని ఆశిస్తున్నాం. అందుకు అనుగుణంగా ఈ 'జ్ఞానదీపిక' ను రూపొందించిన సంపాదక మండలిని, రచయితలను అభినందిస్తున్నాను. రానున్న రోజుల్లో ఈ జ్ఞానదీపిక ను విద్యార్థులకు మరికొంత ఉపయోగకరంగా మలచాలన్నది ఉద్దేశం. అందుకు ఉపకరించే నిర్మాణాత్మకమైన సలహాలనూ, సూచనలనూ అందించ వలసిందిగా విద్యార్థులనూ, అధ్యాపకులనూ, మేధావులనూ ఆహ్వానిస్తున్నాము.

XXXXXXXXXXX
కమీషనర్ & కార్యదర్శి
ఇంటర్మీడియట్ విద్యా మండలి
ఆంధ్రప్రదేశ్, అమరావతి.

# సంపాదకీయం

ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యామండలి ఈ విద్యా సంవత్సరం నుంచి ఒక సరికొత్త నిర్ణయాన్ని తీసుకొంది. పాఠ్యపుస్తకాల్లోని పాఠ్యాంశాలను మరికొంత విపులంగా, స్పష్టంగా, సరళంగా విద్యార్థులకు అందించడం కోసం ఒక 'వర్క్‌బుక్'ను రూపొందింప చేయాలని నిర్ణయించింది. అందుకు విద్యార్థుల పక్షాన, వారి తల్లిదండ్రుల పక్షాన విద్యా మండలిని అభినందిస్తున్నాము. ఒక శాశ్వత ప్రయోజనాన్ని ఆకాంక్షిస్తూ, శాస్త్రీయ అవగాహనతో తీసుకున్న నిర్ణయం ఇది. విద్యార్థుల ఉన్నతి పట్ల విద్యామండలికి ఉన్న ఆసక్తికి ఈ నిర్ణయం ఒక నిలువెత్తు నిదర్శనం.

విద్యామండలి ఆకాంక్షలకు అనుగుణంగానే 'జ్ఞానదీపిక' పేరుతో ఈ 'వర్క్‌బుక్'ను రూపొందించాము. భవిష్యత్తులో విద్యార్థులు రాయబోయే వివిధ రకాల పోటీ పరీక్షలను దృష్టిలో పెట్టుకొని వివిధ రూపాలలో లఘు ప్రశ్నావళిని తయారు చేశాము. అవసరమైన చోట్ల అదనపు సమాచారాన్ని కూడా అందించాము. ఏ ఆశయంతో ఈ 'వర్క్‌బుక్'ను రూపొందింపచేయాలని విద్యా మండలి అనుకుందో, ఆ ఆశయం నెరవేరగలదని మేము ఆశిస్తున్నాము. ఈ 'జ్ఞానదీపిక'ను రూపొందించే అవకాశాన్ని మాకు కల్పించినందుకు ఇంటర్మీడియట్ విద్యామండలి అధికారులకు ధన్యవాదాలు తెలియ చేస్తున్నాము.

రానున్న రోజుల్లో ఈ 'జ్ఞానదీపిక'ను మరికొంత శాస్త్రీయంగా, ప్రయోజనకారిగా మలచాలన్నది మా ఉద్దేశం. అందుకు ఉపకరించే నిర్మాణాత్మక సూచనలు చేయవలసిందిగా, సలహాలు అందించవలసిందిగా విద్యార్థులకూ, తల్లిదండ్రులకూ, విద్యావంతులకూ విజ్ఞప్తి చేస్తున్నాము.

– సంపాదక మండలి.

* * *

# విషయసూచిక

## పద్య భాగం


| | | | |
|---|---|---|---|
| 1. | సత్య ప్రాశస్త్యము | నన్నయ | 1 - 5 |
| 2. | శాంతి కాంక్ష | శ్రీనాథుడు | 6 - 8 |
| 3. | హనుమత్సందేశము | మొల్ల | 9 - 11 |
| 4. | కన్యక | గురజాడ వెంకట అప్పారావు | 12 - 14 |
| 5. | కర్మభూమిలో పూసిన ఓ పువ్వా! | కలేకూరి ప్రసాద్ | 15 - 17 |
| 6. | ఈదారి ఎక్కడికి పోతుంది? | అద్దేపల్లి రామ మోహనరావు | 18 - 21 |


## గద్యభాగం


| | | | |
|---|---|---|---|
| 1. | మన ఆటలు | మల్లంపల్లి సోమశేఖర శర్మ | 22 - 24 |
| 2. | అర్థవిపరిణామం | స్ఫూర్తిశ్రీ | 25 - 28 |
| 3. | చాటువులు | సి. నారాయణరెడ్డి | 29 - 31 |
| 4. | వేమన కవిత్వము | రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ | 32 - 34 |
| 5. | నా జీవిత యాత్ర | రావూరి భరద్వాజ | 35 - 37 |
| 6. | జాతీయోద్యమ కవిత్వం | త్రిపురనేని మధుసూదనరావు | 38 - 40 |

## వ్యాకరణాంశాలు


| | | | |
|---|---|---|---|
| 1. | భాషాభాగాలు | ............................. | 41 - 42 |
| 2. | వాక్య విజ్ఞానం | ............................. | 43 - 45 |
| 3. | ఛందస్సు | ............................. | 46 - 50 |
| 4. | అలంకారాలు | ............................. | 51 - 54 |


## ఉపవాచకం (నాటికలు)


| | | | |
|---|---|---|---|
| 1. | గవేషణ | శ్రీశ్రీ | 55 - 56 |
| 2. | తెరిచిన కళ్ళు | ఆత్రేయ | 57 - 59 |
| 3. | ఆశ ఖరీదు అణా | గోరాశాస్త్రి | 60 - 62 |

# పద్య భాగం


| | | |
|---|---|---|
| 1. | సత్య ప్రాశస్త్యము | 1 - 5 |
| 2. | శాంతి కాంక్ష | 6 - 8 |
| 3. | హనుమత్సందేశము | 9 - 11 |
| 4. | కన్యక | 12 - 14 |
| 5. | కర్మభూమిలో పూసిన ఓ పువ్వా! | 15 - 17 |
| 6. | ఈ దారి ఎక్కడికి పోతుంది? | 18 - 21 |

# 1 సత్య ప్రాశస్త్యము



**- నన్నయ**

## పాఠ్యభాగం - సంక్షిప్త పరిచయం

ఈ పాఠ్యభాగం నన్నయ తెనిగించిన ఆంధ్ర మహాభారతం లోనిది ఆదిపర్వం, చతుర్థాశ్వాసం నుండి గ్రహించబడింది. నన్నయ క్రీ.శ' 11వ శతాబ్దానికి చెందినవాడు. రాజరాజనరేంద్రుని ఆస్థానకవి. కవిత్రయంలో ప్రథముడు. ఆదికవి, శబ్దశాసనుడు (వాగను శాసనుడు) అనేవి నన్నయ బిరుదులు. ఆంధ్ర శబ్ద చింతామణి, చాముండికా విలాసము, ఇంద్ర విజయము, లక్షణసారము, రాఘవాభ్యుదయము అనేవి నన్నయ ఇతర రచనలు.

ఈ పాఠ్యభాగం శకుంతలా, దుష్యంతుల కథ. దుష్యంతుడు శకుంతలను గాంధార వివాహం చేసుకోవడం; తరువాత ఆమెవరో తెలియనట్టుగా ప్రవర్తించడం; అందుకు విస్తుబోయిన శకుంతల ఎంతో దుఃఖంతో దుష్యంతునితో సంభాషించడం ఈ పాఠ్యభాగం సారాంశం.

మానవ జీవితంలో సత్యం యొక్క ప్రాశస్త్యం, గృహస్థ ధర్మం ప్రాధాన్యం, ఆ ధర్మానికి కేంద్రమైన గృహిణి ప్రాముఖ్యం, తలిదండ్రులూ పిల్లల మధ్య అనుబంధం ఎంతో విశిష్టమైనవి. వీటితో పాటు స్త్రీలకు కావలసిన చొరవనూ, చైతన్యాన్ని కూడా విద్యార్థులకు తెలియచేయడం ఈ పాఠ్య భాగం ఉద్దేశం.

## I. బహులైచ్ఛిక ప్రశ్నలు

సరైన సమాధానాల్ని కుండలీకరణాలలో గుర్తించండి.

1. సత్యప్రాశస్త్యము పాఠం ఎవరు రాశారు? ( )

   అ) శ్రీనాథుడు  ఆ) తిక్కన  ఇ) మొల్ల  ఈ) నన్నయ

2. సత్యప్రాశస్త్యము పాఠం దేని నుండి గ్రహించారు? ( )

   అ) ఆంధ్రమహాభారతం - ఆదిపర్వం  ఆ) ఆంధ్రమహాభారతం - సభాపర్వం

   ఇ) ఆంధ్ర మహాభారతం - అరణ్యపర్వం  ఈ) పల్నాటి వీరభారతం

3. నన్నయ ఏ శతాబ్దానికి చెందిన కవి? ( )

   అ) 15వ శతాబ్దం  ఆ) 12వ శతాబ్దం  ఇ) 13వ శతాబ్దం  ఈ) 11వ శతాబ్దం

4. నన్నయ ఎవరి ఆస్థాన కవి? ( )

   అ) రాజరాజనరేంద్రుడు  ఆ) మనుమసిద్ధి

ఇ) ప్రోలయ వేమారెడ్డి ఈ) పెదకోమటి వేమారెడ్డి

5. ఆంధ్ర మహాభారతంలో నన్నయ పర్వాలు ఎన్ని? ( )

అ) అర్ధపర్వం ఆ) పదిహేను ఇ) రెండున్నర ఈ) పద్దెనిమిది

6. నన్నయ రాసినట్లు చెబుతున్న వ్యాకరణ గ్రంథం ఏది? ( )

అ) చాముండికా విలాసము ఆ) ఆంధ్రశబ్ద చింతామణి

ఇ) ఇంద్ర విజయం ఈ) ఆంధ్ర మహాభారతం

7) నన్నయ బిరుదు ఏది? ( )

అ) ఆదికవి ఆ) కవిబ్రహ్మ ఇ) శంభుదాసుడు ఈ) కవిసార్వభౌముడు

8. శబ్దశాసనుడు లేదా వాగనుశాసనుడు అనే బిరుదు ఉన్న కవి ఎవరు? ( )

అ) శ్రీనాథుడు ఆ) తిక్కన ఇ) ఎర్రన ఈ) నన్నయ

9. మహాభారతం చెప్పిన ఋషి ఎవరు? ( )

అ) వైశంపాయనుడు ఆ) కణ్వమహర్షి ఇ) వ్యాసమహర్షి ఈ) పరీక్షిత్తు

10. దుష్యంతుడి తండ్రి ఎవరు? ( )

అ) భరతుడు ఆ) ఇలలుడు ఇ) జనమేజయుడు ఈ) పరీక్షిత్తు

11. శకుంతలను పెంచిన తండ్రి ఎవరు? ( )

అ) విశ్వామిత్రుడు ఆ) పరీక్షిత్తు ఇ) కణ్వమహర్షి ఈ) వైశంపాయనుడు

12. శకుంతలను దుష్యంతుడు ఏ పద్ధతిలో వివాహం చేసుకొన్నాడు? ( )

అ) రాక్షస వివాహం ఆ) ఆర్ష వివాహం ఇ) బ్రహ్మ వివాహం ఈ) గాంధర్వ వివాహం

13. శకుంతలకు దుష్యంతునికి జన్మించిందెవరు? ( )

అ) భరతుడు ఆ) విశ్వామిత్రుడు ఇ) ఇలలుడు ఈ) శంతనుడు

14. సత్యప్రాశస్త్యము పాఠం యొక్క ఉద్దేశం ఏమిటి? ( )

అ) సత్యం యొక్క గొప్పతనం ఆ) గృహస్థధర్మ ప్రాముఖ్యం

ఇ) గృహిణి ప్రాముఖ్యం ఈ) పైవన్నీ

15. మానవుని ప్రవర్తనను ఏవేవి గమనిస్తుంటాయని శకుంతల తెలిపింది? ( )

అ) వేదములు, ధర్మం ఆ) పంచభూతాలు, అతరాత్మ

ఇ) యముడు, సూర్యచంద్రులు ఈ) పైవన్ని

16. తిరస్కార దృష్టితో ఎవరిని చూడకూడదు? ( )

అ) పతివ్రతయైన భార్యను ఆ) గుణవతియైన భార్యను

ఇ) సంతానవతియైన భార్యను ఈ) పై అందరినీ

17. దుష్యంతుడి తల్లి ఎవరు? ( )

అ) శకుంతల ఆ) రథంతరి ఇ) సత్యవతి ఈ) గంగాదేవి

18. విశ్వామిత్రునికి మేనకకు జన్మించిందెవరు? ( )

అ) శకుంతల ఆ) రథంతరి ఇ) సత్యవతి ఈ) గంగాదేవి

## II. ఒక్కమాటలో జవాబులు రాయండి

1. 'ధర్మార్థకామసాధనకుపకరణంబు' ఏది?
2. గృహనీతి విద్యకు నెలవు ఎవరు?
3. వంశం నిలపడానికి మూలం ఎవరు?
4. ఉత్తమ గతియైన మోక్షం పొందడానికి ఆధారం ఎవరు?
5. ఉన్నత, స్థిర గుణాలు పొందడానికి ఆధారం ఎవరు?
6. హృదయంలో ఆనందం పొందడానికి కారణం ఎవరు?
7. ఎవరిని సరిగా ఆదరిస్తే ఎటువంటి ఆపదలోనైనా చుట్టుముట్టిన దుఃఖాలు తొలిగిపోతాయి?
8. ఎవరిని అవమానించుట ధర్మానికి వ్యతిరేకం?
9. భార్య గర్భంలో ప్రవేశించి పుత్రుడుగా జన్మించేది ఎవరు?
10. తండ్రి ఎవరిని చూస్తే మహానందం పొందుతాడు?
11. జీవులకు హృద్యమైనదీ, మిక్కిలి చల్లదనాన్ని కలిగించేది ఏది?
12. నుతజలపూరితంబులగు నూతులు నూరిటికంటె ఏది మేలు?
13. నూరు బావులకంటె ఏది మేలు?
14. నూరు యజ్ఞాల కంటే మేలైనదేది?
15. నూరు మంది కుమారుల కంటే ఉత్తమమైనది ఏది?
16. వెయ్యి అశ్వమేధాల కంటే గొప్పది ఏది?

17. సర్వ తీర్థాల కంటే, వేదాధ్యయనం కంటే గొప్పది ఏది?

18. అన్ని ధర్మాలకంటే గొప్పది ఏది?

19. పుట్టిననాడే తల్లిచే, తండ్రిచే విడువబడింది ఎవరు?

20. శకుంతల సత్యం పలికింది, ఆమెను భార్యగా స్వీకరించమని దుష్యంతునితో చెప్పిందెవరు?

21. పాణిగ్రహణం అంటే అర్థం ఏమిటి?

22. దుష్యంతుడు దేనికి భయపడి శకుంతల తనకు తెలియదని అన్నాడు?

23. దుష్యంతుని తర్వాత హస్తినాపుర రాజ్యభారం ఎవరికి అప్పగించారు?

## III. తప్పొప్పులను గుర్తించి రాయండి

1. సత్యప్రాశస్త్యము పాఠాన్ని తిక్కన రాశారు. (తప్పు / ఒప్పు)

2. దుష్యంతుని భార్య పేరు శకుంతల (తప్పు / ఒప్పు)

3. నన్నయ బిరుదు ఉభయకవిమిత్రుడు (తప్పు / ఒప్పు)

4. శకుంతలను దుష్యంతుడు గాంధర్వపద్ధతిలో వివాహం చేసుకున్నాడు. (తప్పు / ఒప్పు)

5. గృహస్థ ధర్మాన్ని సక్రమంగా నిర్వహించాలంటే అనుకూలవంతులైన భార్యాబిడ్డలు ఉండాలి. (తప్పు / ఒప్పు)

6. పున్నామ నరకం నుండి రక్షించేవాడు భర్త. (తప్పు / ఒప్పు)

7. 'పుత్రగాత్రపరిష్వంగము' అంటే పుత్రుని విడిచి పెట్టడం. (తప్పు / ఒప్పు)

8. భరతుడు నూరు వాజపేయాలు చేస్తాడని దివ్యవాణి పలికింది. (తప్పు / ఒప్పు)

9. శకుంతల విశ్వామిత్రునికి, మేనకకు జన్మించింది. (తప్పు / ఒప్పు)

10. 'అసత్య భాషణంబు లుచితంబే?' అని దుష్యంతుడు అన్నాడు. (తప్పు / ఒప్పు)

## IV. ఖాళీలను పూరించండి

1. నన్నయ బిరుదులు ............................................

2. నన్నయ ..................................ఆస్థాన కవి.

3. నన్నయ రాసిన వ్యాకరణ గ్రంథం............................

4. శకుంతలను .................................... పెంచాడు.

5. శకుంతలకు....................................కి భరతుడు జన్మించాడు.

6. శకుంతలను................................పద్ధతిలో వివాహం చేసుకున్నాడు.

7. ఒక....................................వాక్యము మేలు చూడగన్.

8. 'దీపము వలన నొండొక దీపము ప్రభవించినట్లు...' అనే పద్యంలో ........................అలంకారం ఉంది.

9. ఒకే హల్లు అనేక సార్లు ఆవృత్తి అయితే అది ..............................అలంకారం.

### V. జతపరచండి

| | |
|---|---|
| 1. నన్నయ | అ) ఆదిపర్వం - చతుర్థాశ్వాసం |
| 2. వ్యాకరణ గ్రంథం | ఆ) శబ్దశాసనుడు |
| 3. సత్యప్రాశస్త్యము | ఇ) కణ్వమహర్షి |
| 4. శకుంతల | ఈ) ఆంధ్ర శబ్దచింతామణి |
| 5. దుష్యంతుడు | ఉ) భరతుడు |

### VI. ప్రాజెక్టు పని

1. నన్నయ కవితాశైలి గురించి తెలుసుకొని రాయండి.

2. మహాభారత ప్రాముఖ్యం గురించి తెలుసుకోండి.

3. శకుంతల స్థానంలో నీవుంటే ఎలా ప్రవర్తిస్తావు? అభిప్రాయాన్ని వ్యక్తపరచండి.

**ఈ ప్రశ్నావళి రచయిత : డా॥ ఎ. సుబ్రహ్మణ్యం రెడ్డి**

❖ ❖ ❖

# 2 శాంతి కాంక్ష



**- శ్రీనాథుడు**

## పాఠ్యభాగం – సంక్షిప్త పరిచయం

ఈ పాఠ్యభాగం శ్రీనాథుడు రచించిన 'పల్నాటి వీర చరిత్ర' కావ్యంలోనిది. శ్రీనాథుడు క్రీ.శ.15వ శతాబ్దికి చెందినవాడు. మరుత్తరాట్చరిత్ర, శాలివాహన సప్తశతి, శృంగారనైషధము, కాశీఖండము, భీమఖండము, హరవిలాసము, శివరాత్రి మాహాత్మ్యము అనేవి శ్రీనాథుని ఇతర రచనలు. శ్రీనాథుని రచనల్లో 'పల్నాటి వీర చరిత్ర' ఒక్కటే ద్విపద కావ్యం.

'పల్నాటి వీర చరిత్ర' తెలుగు గడ్డపైన 12వ శతాబ్దంలో పల్నాటి సీమలో జరిగిన ఒక చారిత్రక గాథ. మహా భారత కథతో దీనికి సామ్యం ఉంది. అందువల్ల ఈ కథను పల్నాటి వీరభారతం అని కూడా వ్యవహరిస్తారు. నాయకురాలు నాగమ్మ, బ్రహ్మనాయుడు మధ్య జరిగిన పోరు, పర్యవసానాలు ఈ 'శాంతికాంక్ష' పాఠ్యాంశం. యుద్ధం మానవజాతిని భక్షిస్తుంది. శాంతి సర్వ మానవాళినీ రక్షిస్తుంది. ఈ సార్వకాలీన సత్యాన్ని విద్యార్థులకు ఉద్బోధించడం ఈ పాఠ్యాంశం ఉద్దేశం.

## I. బహుళైచ్ఛిక ప్రశ్నలు

సరైన సమాధానాల్ని కుండలీకరణాలలో గుర్తించండి.

1. ఈ కింది వారిలో 15వ శతాబ్దానికి చెందిన కవి ఎవరు? ( )

   అ) నన్నయ ఆ) శ్రీనాథుడు ఇ) మొల్ల ఈ) తిక్కన

2. తెలుగులో పురాణ, ప్రబంధ యుగాలకు వారధిగా చెప్పబడే కవి ఎవరు? ( )

   అ) నన్నయ ఆ) పెద్దన ఇ) శ్రీనాథుడు ఈ) ఎర్రన

3. శ్రీనాథుడు 'చిన్నారి పొన్నారి చిరుతకూకటి నాడు' రాసిన గ్రంథం ఏది? ( )

   అ) పల్నాటి వీరచరిత్ర ఆ) మరుత్తరాట్చరిత్ర ఇ) శృంగార నైషధం ఈ) కాశీఖండం

4. శాంతి కాంక్ష పాఠం ఏ గ్రంథంలోనిది? ( )

   అ) మహాభారతం ఆ) మరుత్తరాట్చరిత్ర ఇ) పల్నాటి వీరచరిత్ర ఈ) హరవిలాసం

5. "సకల విద్యాసనాథుడు, బ్రాహ్మీదత్త వర ప్రసాదుడు, ఈశ్వరార్చన కళాశీలుడు" ఎవరు? ( )

   అ) నన్నయ ఆ) శ్రీనాథుడు ఇ) తిక్కన ఈ) గురజాడ

6. శ్రీనాథుడు ఏ రాజు ఆస్థానంలో కనకాభిషేకం చేయించుకున్నాడు? ( )

అ) పెదకోమటి వేమారెడ్డి ఆ) శ్రీకృష్ణదేవరాయలు

ఇ) ప్రోలయ వేమారెడ్డి ఈ) ప్రౌఢదేవరాయలు

7. పల్నాటి యుద్ధం జరిగిన కాలం ఏది? ( )

అ) 11వ శతాబ్దం ఆ) 12వ శతాబ్దం ఇ) 13వ శతాబ్దం ఈ) 14వ శతాబ్దం

8. భట్టు ఎవరి వద్దకు రాయబారిగా వచ్చాడు? ( )

అ) నలగామరాజు ఆ) మల దేవరాజు ఇ) నరసింగరాజు ఈ) బ్రహ్మనాయుడు

9. రాయబారిగా వచ్చి వధించబడింది ఎవరు? ( )

అ) అలరాజు ఆ) బాల చంద్రుడు ఇ) నాగమ్మ ఈ) అనుగురాజు

10. స్వాతంత్ర్య హీనులు ఎలా ఉంటారని భట్టు ఉపమించాడు? ( )

అ) పంజరంలోని పక్షుల లాగా ఆ) పాములవాడు బుట్టలో పెట్టిన పాముల్లాగా

ఇ) బోనులో బంధించబడిన పులుల్లాగా ఈ) పైవన్నీ

## II. ఒక్కమాటలో జవాబులు రాయండి

1. శాంతి కాంక్ష పాఠం ఎవరు రాశారు?
2. శ్రీనాథుడు మంజరీ ద్విపదలో రాసిన కావ్యమేది?
3. శ్రీనాథుడు ప్రౌఢదేవరాయల ఆస్థానంలో ఎవరిని ఓడించాడు?
4. శ్రీనాథుడు అవసానదశలో నమ్ముకున్న కృష్ణానదీ తీరంలోని గ్రామం ఏది?
5. శ్రీనాథుడు పల్నాటి వీరచరిత్ర ఎవరికి అంకితం ఇచ్చాడు?
6. నాయకురాలుగా ప్రసిద్ధి పొందింది ఎవరు?
7. పల్నాటి యుద్ధానికి దారితీసిన పందెం ఏది?
8. బ్రహ్మనాయుడు ఎవరి మంత్రి?
9. మలిదేవాదులు ఎక్కడికి చేరుకొని యుద్ధసన్నాహాలు చేశారు?
10. నలగామరాజు కొలువులో ఎవరు ప్రవేశించడంతో పాఠం ప్రారంభమవుతుంది?
11. ఖరదూషణాదులు హతమైన చోటు ఏది?
12. నలగామరాజు తల్లిదండ్రులు ఎవరు?
13. కోడి పందెంలో ఓడిన వారు ఎన్ని సంవత్సరాలు వనవాసం చెయ్యాలని కట్టడి పెట్టుకున్నారు?
14. పోరు మంచిది కాదు భూమినెక్కడను – అని ఎవరు ఎవరితో అన్నారు?

15. పరతంత్ర జనముల పాలి కష్టములు చెప్పడానికి ఎవరికి కూడా సాధ్యంకాదు?

16. మానవజన్మకు ఫలమేమని భట్టు చెప్పాడు?

## III. తప్పొప్పులను గుర్తించి రాయండి

1. శ్రీశైల భూమిలో శ్రేష్ఠమైనట్టిది కార్యమపురి. (తప్పు / ఒప్పు)
2. మరాళము అనగా నల్లని హంస (తప్పు / ఒప్పు)
3. అన్ని జన్మలలో దుర్లభమైనది రాజు జన్మ (తప్పు / ఒప్పు)
4. మనోవాక్కాయములలో మొదటిది వాక్కు (తప్పు / ఒప్పు)
5. రాణువ అనగా సైన్యం (తప్పు / ఒప్పు)
6. పల్నాటి వీరచరిత్రకు పల్నాటి వీర భారతమని పేరు. (తప్పు / ఒప్పు)

## IV. ఖాళీలను పూరించండి

1. శ్రీనాథుని బిరుదు ................................
2. కోడిపందెంలో .................................... కోడి పరాజయం పాలయ్యింది.
3. పగ వృద్ధి పొందించు భ్రష్టులే కాని..........................నేర్పరులవనిలో లేరు.
4. తెలిసిన శాత్రువుల్ తోడ.......................ని కొనుటకు బుద్ధి పెట్టుదురు.
5. అన్ని జన్మలలో దుర్లభమైనది..........................
6. ఘన మరాళంబుల కాంతిని మించినది...........................
7. కలహించి వెనుకటి.............................గతిచెడి పడినట్టి కష్టముల్
8. సకల...............................సమకూర్చవచ్చు.

## V. జతపరచండి

| | |
|---|---|
| 1. పల్నాటి వీరచరిత్ర | అ) నలగామరాజు |
| 2. బ్రహ్మనాయుడు | ఆ) చెన్నకేశవస్వామి |
| 3. నాగమ్మ | ఇ) మలిదేవాదులు |
| 4. నలగామరాజు | ఈ) భీమాంబ, మారయ |
| 5. శ్రీనాథుడు | ఉ) మైలాంబ |

## VI. ప్రాజెక్టు పని

1. తెలుగులో వచ్చిన ద్విపద కావ్యాల గురించి మీ అధ్యాపకులను అడిగి తెలుసుకుని రాయండి.

2. యుద్ధాల వల్ల కలిగే నష్టాలను మీ సొంతమాటల్లో రాయండి.

**ఈ ప్రశ్నావళి రచయిత : డా॥ ఎ. సుబ్రహ్మణ్యం రెడ్డి**

# 3 హనుమత్సందేశము



**- మొల్ల**

## పాఠ్యభాగం - సంక్షిప్త పరిచయం

ఈ పాఠ్యభాగం ఆతుకూరి మొల్ల రచించిన 'మొల్లరామాయణం' లోని సుందరకాండ నుండి గ్రహించబడింది. మొల్ల క్రీ.శ. 16వ శతాబ్దికి చెందిన కవయిత్రి.

రావణుడు సీతాదేవిని అపహరించాడు. వానర వీరులందరూ సీతాన్వేషణలో నిమగ్నమై ఉన్నారు. హనుమంతుడు సీతాదేవి లంకలో ఉందని జటాయువు ద్వారా తెలుసుకొని అక్కడకు చేరుకున్నాడు. ఒంటరిగా ఒక చెట్టుకింద ఉన్న సీతాదేవిని సమీపించిన హనుమంతుడు రాముని క్షేమసమాచారాలను, రాముని సందేశాన్నీ ఆమెకు చెప్పడం ఈ పాఠ్యాంశం సారాంశం.

హనుమంతుని సంభాషణలో అభివ్యక్తీకరణ నైపుణ్యం గొప్పగా ఆవిష్కరించబడింది. ఈ నైపుణ్యంతోపాటు పరస్త్రీలతో పురుషులు, పరపురుషులతో స్త్రీలు ఎలా ఉండాలో, ఎలా ఉండకూడదో వంటి నైతిక విలువలను విద్యార్థులకు తెలియచేయడం ఈ పాఠ్యభాగం ఉద్దేశం.

## I. బహుళైచ్ఛిక ప్రశ్నలు

సరైన సమాధానాల్ని కుండలీకరణాలలో గుర్తించండి.

1. మీ ప్రస్తుత పాఠ్యాంశం హనుమత్సందేశము ఏ రామాయణం నుండి తీసుకోబడింది? ( )

   అ) రంగనాథ నారామాయణం  ఆ) భాస్కర రామాయణం

   ఇ) మొల్ల రామాయణం  ఈ) శ్రీకృష్ణ రామాయణం

2. హనుమత్సందేశం మొల్ల రచించిన ఏకాండలోనిది? ( )

   అ) అయోధ్య కాండ  ఆ) బాల కాండ

   ఇ) సుందర కాండ  ఈ) కిష్కింధ కాండ

3. మొల్ల ఏ శతాబ్దికి చెందిన కవయిత్రి? ( )

   అ) 16  ఆ) 15  ఇ) 11  ఈ) 20

4. మొల్ల తండ్రి పేరు? ( )

   అ) కేసన  ఆ) మల్లన  ఇ) ఎర్రన  ఈ) పెద్దన

5. మొల్ల ఏ దేవుడి వరం చేత కవిత్వం నేర్చుకొంది? ( )

అ) శ్రీకంఠమల్లేశుడు ఆ) ఒంటిమిట్ట రాముడు ఇ) శ్రీశైల మల్లన్న ఈ) శ్రీ వేంకటేశ్వరుడు

6. మొట్టమొదటి రామాయణ కవయిత్రి ఎవరు? ( )

అ) మొల్ల ఆ) తిమ్మక్క ఇ) వెంగమాంబ ఈ) రంగాజమ్మ

7. మొల్ల రామాయణాన్ని ఏ భాషలో రాసింది? ( )

అ) సంస్కృతం ఆ) ప్రాకృతం ఇ) తెలుగు ఈ) తమిళం

8. మొల్ల తన రామాయణాన్ని ఎవరికి అంకితం ఇచ్చింది? ( )

అ) సీతకు ఆ) రామునికి ఇ) హనుమంతునికి ఈ) ఎవ్వరికీ ఇవ్వలేదు

9. హనుమంతుడి తండ్రి ఎవరు? ( )

అ) వాయుదేవుడు ఆ) అగ్ని దేవుడు ఇ) ఇంద్రుడు ఈ) వరుణుడు

10. హనుమంతుని తల్లి పేరు? ( )

అ) అంజనాదేవి ఆ) నిర్మలాదేవి ఇ) సీతాదేవి ఈ) పార్వతీదేవి

## II. ఒక్కమాటలో జవాబులు రాయండి

1. అర్క సంభవుడు అంటే ఎవరు?
2. ఔమిత్రి అని ఎవరిని పిలుస్తారు?
3. వసుధా స్థలి అంటే ఏమిటి?
4. నీలిమేఘచ్ఛాయ బోలు దేహము వాడు ఎవరు?
5. వాలి తమ్ముడు ఎవరు?
6. రాముడు ఎవరి అస్థిపంజరాన్ని కాలితో తన్నాడు?
7. ఏడు తాటిచెట్లను ఒక్క బాణంతో కూల గొట్టినది ఎవరు?
8. వాలి భార్య ఎవరు?
9. వాలి కుమారుని పేరేమిటి?
10. బ్రహ్మ కల్పము అంటే ఏమిటి?

## IV. ఖాళీలను పూరించండి

1. రావణుడు సీతమ్మను అపహరించి ................................ నగరానికి తీసుకొని వెళ్ళాడు.
2. రాముడు ...................................... స్నేహం చేశాడు‘

3. సీతాన్వేషణలో వానరవీరులకు కన్పించిన పక్షి పేరు ................................

4. ............................ వృక్షంపై హనుమంతుడు సూక్ష్మరూపంలో ఉన్నాడు.

5. ఉన్నాడు లెస్స .......................................

6. శింశుపా వృక్షంపై సూక్ష్మ రూపంలో ఉన్నది ..........................

7. సీతమ్మ రాముడికి చూపించమని ఇచ్చిన ఆభరణం ..................................

8. రామ లక్ష్మణులు ................................ పర్వతంపై ఉన్నారు.

9. ఆకాశమంత ఎత్తుకు తన రూపాన్ని పెంచినది ................................

10. సుగ్రీవుని మంత్రి ...................................

## III. తప్పొప్పులను గుర్తించి రాయండి

1. తేనె సోక నోరు చేదగును. (తప్పు / ఒప్పు)

2. మొల్ల భాగవతం రాసింది. (తప్పు / ఒప్పు)

3. లక్ష్మణుని శరీచ్ఛాయ నలుపు. (తప్పు / ఒప్పు)

4. భూమి రజంబును సీత విభూతిగా పూసుకొంది. (తప్పు / ఒప్పు)

5. సీత లంకలో దేవతా స్త్రీల మధ్య ఆనందంగా ఉంది. (తప్పు / ఒప్పు)

## V. జతపరచండి

| | |
|---|---|
| 1. రావణాసురుడు | అ) ఋష్య మహాద్రి |
| 2. రాముడు | ఆ) అయోధ్య |
| 3. వానరసేన | ఇ) లంక |
| 4. సుగ్రీవుడు | ఈ) మాల్యవంతం |
| 5. బంగారు ఆభరణాలు | ఉ) కిష్కింధ |

## VI. ప్రాజెక్టు పని

1. హనుమంతుని లాంటి మరికొందరు వీరుల గురించి వ్యాసం రాయండి.

2. 'హనుమంత్సందేశం' సారాంశాన్ని చిన్న ఉపన్యాస రూపంలో ప్రదర్శించండి.

3. సీత – హనుమంతుల మధ్య జరిగిన సంభాషణను ఇద్దరు విద్యార్థులు నాటకీయంగా ప్రదర్శించండి.

**ఈ ప్రశ్నావళి రచయిత్రి : డా॥ పి. నీలవేణి**

# 4

# కన్యక

## - గురజాడ వెంకట అప్పారావు



## పాఠ్యభాగం - సంక్షిప్త పరిచయం

ఈ పాఠ్యభాగం 'కన్యక' గురజాడ వెంకట అప్పారావు (21.9.1862-30.11.1915) రచించిన గేయ కావ్యం. ముత్యాల సరాలు ఛందస్సులో ఈ కావ్యం తీర్చిదిద్దబడింది. గురజాడ విజయనగరం ఆనందగజపతి సంస్థానంలో పరిశోధకుడిగానూ, అధ్యాపకుడిగానూ పని చేశాడు. నవయుగ వైతాళికుడిగా; నవ్య కవిత్వానికి వేగుచుక్కగా గురజాడ గౌరవించబడ్డాడు. గురజాడ అనేక రచనలు చేశాడు. వాటిలో కన్యాశుల్కం నాటకం, పూర్ణమ్మ వంటి గేయ కావ్యాలు, దేశభక్తి వంటి ఖండికలు, దిద్దుబాటు వంటి కథానికలు ప్రముఖమైనవి.

అవివాహిత అయిన కన్యకను రాజు చూసి మోహించడం, చెరపట్టాలని ప్రయత్నించడం; అందుకు తిరస్కరించిన కన్యక ఎంతో ధైర్యంతో రాజును ప్రశ్నించడం; అతడికి దక్కకుండా మంటల్లోకి దూకి ఆత్మాహుతి చేసుకోవడం ఈ పాఠ్యభాగం సారాంశం. తరువాత రాజు మరణించాడు. కోటపేటలు మట్టిలో కలిసిపోయాయి. కన్యక కీర్తినీ, రాజు అపకీర్తినీ మూట కట్టుకున్నారన్నది ఈ పాఠ్యభాగం ఇచ్చే సందేశం కన్యక ఆత్మహత్య పిరికితనం కాదు. తీవ్రమైన నిరసనలో ఒక భాగం. విద్యార్థుల్లో ఆత్మాభిమానాన్ని, సమస్యలు ఎదురైనపుడు వాటిని ఎదుర్కొనే ధైర్యాన్ని పెంపొందింప చేయడం ఈ పాఠ్యభాగం ఉద్దేశం.

## I. బహులైచ్ఛిక ప్రశ్నలు

సరైన సమాధానాల్ని కుండలీకరణాలలో గుర్తించండి.

1. గురజాడ కథానికలలో ఈ క్రిందివానిలో కానిది ఏది ? ( )

   అ) దిద్దుబాటు ఆ) మీపేరేమిటి? ఇ) మెటిల్డా ఈ) నీలగిరిపాటలు

2. ఈ పాఠ్యభాగంలో అపకీర్తి పొందింది ఎవరు? ( )

   అ) రాజు ఆ) కన్యక తండ్రి ఇ) కన్యక ఈ) ప్రజలు

3. కన్యక ఏ గుడికి బయలుదేరింది? ( )

   అ) శ్రీరాముడు ఆ) వీరభద్రుడు ఇ) సరస్వతి ఈ) పోలేరమ్మ

4. సొంపు అంటే అర్థం? ( )

   అ) ఆహార పదార్థము ఆ) నగలు ఇ) అందము ఈ) దేవత

5. దేశమంటే మట్టి కాదోయ్ - దేశమంటే మనుషులోయ్ ( )

   అ) గురజాడ ఆ) తిక్కన ఇ) వేములపల్లి శ్రీకృష్ణ ఈ) కలేకూరి ప్రసాద్

## II. ఒక్కమాటలో జవాబులు రాయండి

1. తెలుగులో బాగా ప్రాచుర్యం పొందిన మొట్టమొదటి కథానికను రచించింది ఎవరు?
2. కన్యాశుల్కం నాటకాన్ని రచించింది ఎవరు?
3. ఆధునిక మహిళ చరిత్రను తిరగరాస్తుంది – అన్న మాటలు ఎవరివి?
4. కొత్త పాతల మేలు కలయికతో ఏ రచనను గురజాడ చేశారు?
5. గురజాడ తల్లిదండ్రుల పేర్లేమిటి?
6. నవ్య కవిత్వానికి వేగుచుక్క అని ఎవరిని అంటారు?
7. చివరికి పట్టమేలె రాజు గర్వము ఏమైంది?
8. గురజాడ రాసిన నూతన ఛందస్సు పేరేమిటి?
9. పసిడి అంటే అర్థం ఏమిటి?
10. అగ్నిసాక్షిగా కన్యకను వివాహం చేసుకోమన్నది ఎవరు?

## III. తప్పొప్పులను గుర్తించి రాయండి

1. కన్యకను చెరపట్టారు చోరులు. (తప్పు / ఒప్పు)
2. గురజాడ అప్పారావు 15వ శతాబ్దికి చెందినవాడు. (తప్పు / ఒప్పు)
3. బిల్హణీయము అనే రచనను గురజాడ రచించాడు. (తప్పు / ఒప్పు)
4. కన్యక పోలేరమ్మగుడికి వెళ్ళింది. (తప్పు / ఒప్పు)
5. కన్యక క్షత్రియ కన్య. (తప్పు / ఒప్పు)

## IV. ఖాళీలను పూరించండి

1. నరపతి అంటే ..........................................
2. కన్యక .................................... కూతురు.
3. కన్యక ................................ మనసులో కొలిచింది.
4. చోరులు అంటే ............................................. అర్థము.
5. 'పట్టమేలే రాజువైతే పట్టు నన్నిపుడ' అంటూ కన్యక చుట్టిముట్టిన ..................... మట్టి తాజనియెన్
6. కోటపేటలు .............................. అవాసములైనవి.
7. ............................ పట్టి నిలిచెను కీర్తులపకీర్తుల్

8. గురజాడ వెంకట అప్పారావు తల్లిదండ్రుల పేర్లు ............................

9. మంట – అంటే అర్థమేమి .............................

10. “గాంధర్వము .......................................”

11. గురజాడ విజయనగరంలోని ....................... సంస్థానంలో కొన్నాళ్లు పరిశోధకుడిగా పనిచేశాడు.

12. కొత్త పాతల మేలు కలయికతో ................. కావ్యాన్ని కూర్చాడు.

13. ‘కన్యక’ తొలిసారిగా 1912లో ................... పత్రికలో ప్రచురించబడింది.

14. ‘నుదుట ........................... బొట్టు పెట్టీ’

15. ‘ముట్టబోకుడు ....................... కార్యం తీర్చి వచ్చెద’.

16. ‘రాజు చెప్పిందెల్ల .................................. ’

17. ‘ఇంటి దైవం .............................. దేవళానికి పోయి వత్తును’.

18. ‘ఆలు బిడ్డల కాసుకొనుటకు ............................ లేదొక్కొ’

19. ‘వీర్యమెరుగక, ................... బుద్ధి మాలినచో కలుగవా యిక్కట్లు’?

20. ‘పట్టమేలే రాజు గర్వం ......................... గలిసెను.’

21. ‘అక్కడొక్కటి లేచె ...................... ఆకసము పొడుగై’

22. పదం, పద్యం పట్టి నిలిచెను ............................

**V. జతపరచండి**

| | |
|---|---|
| 1. గురజాడ | అ) మొదటి కథానిక |
| 2. ముత్యాలసరాలు | ఆ) ఋతుశతకము |
| 3. కన్యక | ఇ) కన్యాశుల్కము |
| 4. దిద్దుబాటు | ఈ) ఆంధ్రభారతి |
| 5. గురజాడ శతక రచన | ఉ) సెట్టికూతురు |

**ఈ ప్రశ్నావళి రచయిత్రి : డా॥ పి. నీలవేణి**

❖ ❖ ❖

# 5 కర్మభూమిలో పూసిన ఓ పువ్వా!



**- కలేకూరి ప్రసాద్**

## పాఠ్యభాగం - సంక్షిప్త పరిచయం

ఈ పాఠ్యభాగాన్ని రచించిన కవి కలేకూరి ప్రసాద్ (25.10.1964 - 17.05.2013). కృష్ణాజిల్లా, కంచికచర్ల కలేకూరి స్వగ్రామం. కలేకూరి కేవలం కవి మాత్రమే కాదు; గొప్ప విమర్శకుడు, సుప్రసిద్ధ అనువాదకుడు. యువక, శబరి, సంఘమిత్ర, నవత వంటివి కలేకూరి కలం పేర్లు. వచన కవిత్వంతో పాటు అనేక పాటలను కూడా రచించాడు. వీటిలో కొన్ని సినిమా పాటలుగా కూడా ప్రసిద్ధి కెక్కాయి. పిడికెడు ఆత్మగౌరవం కోసం, అంటరాని ప్రేమ, దళిత సాహిత్యం వంటివి కలేకూరి ప్రసిద్ధ రచనలు.

ప్రస్తుత పాఠ్యభాగమైన ఈ పాట మహిళలపై జరుగుతున్న గృహహింసలు, స్త్రీల వరకట్న చావుల నేపథ్యంలో కట్టింది. ముప్పయ్యేళ్ళ కిందట ప్రకాశం జిల్లా టంగుటూరులో ఇందిర అనే నవ వధువు వరకట్నహత్యకు బలైంది. ఆ ఘటన ఈ పాట పుట్టుకకు ప్రేరణ. ఈ పాట మూడు దశాబ్దాల కిందటే రాయబడినా; దాని ప్రాసంగికత, ప్రాయోజికత ఈ నాడు మరీ ఎక్కువగా ఉంది. అందుకే, ఆకాశంలో సగంగా ఉన్న మహిళను 'మనిషిగా' గుర్తించేలా ఈనాటి విద్యార్థిలోకాన్ని జాగృతం చేయడం ఈ పాఠ్యభాగం ఉద్దేశం.

## I. బహుళైచ్ఛిక ప్రశ్నలు

సరైన సమాధానాల్ని కుండలీకరణాలలో గుర్తించండి. ( )

1. కర్మభూమిలో పూసిన ఓ పువ్వా ! గేయం ఏ సమస్యను ఉద్దేశించి రాయబడింది
   అ) దళితులు ఆ) రైతులు ఇ) వరకట్నచావులు ఈ) పైవన్ని
2. కలేకూరి ప్రసాద్ జన్మస్థలం ( )
   అ) కలేకూరి ఆ) రాయవరం ఇ) విజయవాడ ఈ) కంచికచర్ల
3. కోడలి బ్రతుకులో నిప్పులు పోసింది ఎవరు? ( )
   అ) ఆడపడుచు ఆ) అత్త ఇ) భర్త ఈ) మామగారు
4. వరకట్నానికి బలైన కొత్త పెళ్ళికూతుళ్ళు ఎక్కడికి వెళుతున్నారు? ( )
   అ) శ్మశానానికి ఆ) అత్తగారింటికి ఇ) పట్నానికి ఈ) భర్త దగ్గరకు
5. శిశిరము అంటే అర్థం? ( )
   అ) వేసవి కాలం ఆ) ఋతువు ఇ) నెల ఈ) సంవత్సరం

## II. ఒక్కమాటలో జవాబులు రాయండి

1. కలేకూరి ప్రసాద్ జన్మించిన జిల్లా ఏది?

2. కాలేకూరి ప్రసాద్ తల్లిదండ్రులు ఎవరు?

3. వరకట్నానికి బలైనది ఎవరు?

4. 'నా శవాన్ని ఈ దేశం ముఖచిత్రంపై ముద్రించండి' అన్నదవరు?

5. సమిధ అంటే అర్థం ఏమిటి?

## III. తప్పొప్పులను గుర్తించి రాయండి

1. మనిషికి, మనిషికి సంబంధాలు బాగున్నాయి. (తప్పు / ఒప్పు)

2. టంగుటూరులో ఇందిర అనే కొత్త పెళ్ళికూతురు వరకట్నానికి బలైనది. (తప్పు / ఒప్పు)

3. కలేకూరి ప్రసాద్ మంచి నాటక కర్త. (తప్పు / ఒప్పు)

4. కర్మభూమిలో పూసిన ఓ పువ్వా! రచయిత గురజాడ వెంకట అప్పారావు (తప్పు / ఒప్పు)

5. కోడలు జీవితంలో నిప్పులు పోసిన అత్తకు గర్భశోకం తప్పలేదు. (తప్పు / ఒప్పు)

## IV. ఖాళీలను పూరించండి

1. ........................................ కాలేకూరి రెండు రచనలు.

2. కలేకూరి ప్రసాద్ కలం పేర్లు ............................................

3. ........................................... కలేకూరి ప్రసాద్ తల్లిదండ్రులు

4. కర్మభూమిలో పూసిన ఓ పువ్వా! పాఠ్యభాగ రచయిత ...............................

5. ఆరడి అర్థం .....................................

6. పారాణింకా ................................ లేదు

7. ................................. కళ వాడనె లేదు

8. మానవత్వమే ........................... గలిసెనా

9. మనిషికి మనిషికి బంధాల్ని .................................... లాయెనే.

10. కోకిల ............................. సాగుతున్నది.

11. అక్కలార ఓ చెల్లెల్లారా ........................ మలచిన అబలల్లారా.

12. రాక్షస పీడను ..................................

13. స్త్రీలు పురుషులు ............................ సమాజముండాలి.


### V. జతపరచండి

| | |
|---|---|
| 1. జాతి వివక్షపై ఆత్మగౌరవాన్ని చాటిన సదస్సు | అ) కర్మభూమిలో పూసిన ఓ పువ్వా ! |
| 2. శబరి | ఆ) కలేకూరి రచన |
| 3. అంటరాని ప్రేమ | ఇ) దర్బన్ |
| 4. రైతుల ఆత్మహత్యలపై రచించిన పాట | ఈ) కలం పేరు |
| 5. కలేకూరి ప్రసాద్ | ఉ) భూమీకి పచ్చాని రంగేసినట్టు |

**ఈ ప్రశ్నావళి రచయిత్రి : డా॥ పి. నీలవేణి**

❖ ❖ ❖

# 6 ఈ దారి ఎక్కడికి పోతుంది?



**- అద్దేపల్లి రామ మోహనరావు**

## పాఠ్యభాగం – సంక్షిప్త పరిచయం

ఈ పాఠ్యభాగం అద్దేపల్లి రామమోహనరావు (06.09.1936 – 12.01.2016) రచించిన వచన కవితా ఖండిక. అద్దేపల్లి గొప్ప కవి, మంచి విమర్శకుడు. మధుజ్వాల, అంతర్జ్వాల, రక్తసంధ్య, పొగచూరిన ఆకాశం, కాలం మీద సంతకం, అల్లూరు సీతారామరాజు వంటివి అద్దేపల్లి కవితా సంపుటాలు. శ్రీశ్రీ కవితా ప్రస్థానం, కుందుర్తి కవితా వైభవం, మహాకవి జాషువా కవితా సమీక్ష, గీటురాయి వంటివి వీరి విమర్శనా గ్రంథాలు. ప్రస్తుపాఠ్యభాగం 'పొగచూరిన ఆకాశం' కవితా సంపుటి నుండి గ్రహించబడింది. ప్రపంచీకరణ నేపథ్యంలో వెలువడిన ఖండిక ఇది.

ప్రపంచీకరణ విషబీజ ప్రభావాలను అడ్డుకోకపోతే సమాజం స్వరూప స్వభావాలు ఎలా ఉంటాయో ఈ పాఠ్యభాగం తెలియచేస్తుంది. మాతృభాష ప్రాధాన్యాన్ని, సాంస్కృతిక విలువలను గుర్తింప చేసి; వాటిని కాపాడుకోవడంలో విద్యార్థులను జాగృతం చేయడం ఈ పాఠ్యభాగం ఉద్దేశం.

## I. బహుళైచ్ఛిక ప్రశ్నలు

సరైన సమాధానాల్ని కుండలీకరణాలలో గుర్తించండి.

1. 'ఈ దారి ఎక్కడికి పోతుంది' పాఠ్యభాగ రచయిత ఎవరు? ( )
   అ) అద్దేపల్లి రామమోహనరావు ఆ) కలేకూరి ప్రసాద్
   ఇ) గురజాడ ఈ) శ్రీశ్రీ
2. అద్దేపల్లి రామమోహన రావు జన్మదినం? ( )
   అ) 06.09.1936 ఆ) 06.10.1936 ఇ) 06.11.1936 ఈ) 06.12.1936
3. అద్దేపల్లి జన్మస్థలం ( )
   అ) మచిలీపట్టణము ఆ) విశాఖపట్నం ఇ) చెన్నపట్నం ఈ) నాగ పట్టణం
4. అద్దేపల్లి తల్లిపేరు? ( )
   అ) రాజరాజేశ్వరి ఆ) నాగేశ్వరి ఇ) భువనేశ్వరి ఈ) పరమేశ్వరి
5. అద్దేపల్లి తండ్రిపేరు? ( )
   అ) నాగేశ్వరరావు ఆ) సుందరరావు ఇ) రామారావు ఈ) మోహనరావు
6. అద్దేపల్లి రామమోహనరావు స్నాతకోత్తర విద్య ఎక్కడ కొనసాగింది. ( )
   అ) శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆ) కృష్ణ విశ్వవిద్యాలయం
   ఇ) కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఈ) అంబేద్కర్ విశ్వవిద్యాలయం

7. అద్దేపల్లి ఉద్యోగ జీవితం దీనితో ప్రారంభమైంది. ( )

అ) ట్యూటర్ ఆ) రీడర్ ఇ) ప్రొఫెసర్ ఈ) ఏదీకాదు

8. అద్దేపల్లి ఉద్యోగ విరమణ చేసిన పట్టణం ( )

అ) కాకినాడ ఆ) బందర్ ఇ) నందిగామ ఈ) తాడేపల్లి గూడెం

9. అద్దేపల్లి తొలి పద్య కావ్యం? ( )

అ) మధుజ్వాల ఆ) అంతర్జ్వాల ఇ) రక్తసంధ్య ఈ) మెరుపుపువ్వు

10. ఈ దారి ఎక్కడికి పోతుంది? అనే పాఠం దీని నుండి గ్రహించబడింది? ( )

అ) పొగచూరిన ఆకాశం ఆ) కాలం మీద సంతకం

ఇ) అంతర్జ్వాల ఈ) గోదావరి నా ప్రతిబింబం

11. బియ్యంలో రాళ్ళలా కనిపిస్తున్నవి ఏవి? ( )

అ) తెలుగులోని ఇంగ్లీషు ఆ) ఇంగ్లీషులోని తెలుగు

ఇ) తెలుగులోని తమిళం ఈ) తెలుగులోని సంస్కృతం

12. మహాకవి శ్రీశ్రీ మహాప్రస్థానంపై వెలువడిన తొలి విమర్శనా గ్రంథంగా దేన్ని చెప్పవచ్చు?

అ) మధుజ్వాల ఆ) శ్రీశ్రీ కవితా ప్రస్థానం

ఇ) మహాకవి శ్రీశ్రీ ఈ) అభ్యుదయకవి శ్రీశ్రీ

## II. ఒక్కమాటలో జవాబులు రాయండి

1. 'శ్రీశ్రీ కవితా ప్రస్థానం' అనే తొలి విమర్శనా గ్రంథం రాసింది ఎవరు?
2. అద్దేపల్లి పిహెచ్.డి. సిద్ధాంత గ్రంథమేది?
3. దృష్టిపథం, గీటురాయి ఎవరి విమర్శనా గ్రంథాలు?
4. ప్రస్తుత పాఠ్యాంశంలో దూరమవుతున్నవి ఏమిటి?
5. ఏ నక్షత్రాన్ని కనుపాపతో పట్టుకొని కవి నడుస్తున్నాడు?
6. తలల మీద ఎటువంటి కిరీటాలున్నాయి ?
7. కళ్ళ నిండా ఎప్పటి దీపాలు మోగుతున్నాయి?
8. బియ్యంలో రాళ్ళలా తెలుగులో కలిసి ఉన్నవి ఏవి?
9. విద్యాలయాలను పెట్టి ఏమి కొనసాగిస్తున్నారు?
10. ధన సముద్రంలో కలిసిపోతున్నదేమిటి?
11. ఒక పండు అవసరానికి వస్తువులు కొంటె నెపం దేని కోసం వస్తువ

12. ఒంటి నిండా ఏమి ఉన్నాయని అన్నాడు?

13. నిషిద్ధమైన కాబరే డాన్సులు ఏ పేరుతో చట్టబద్ధమైనాయి?

14. అమ్మతనం ముందు ఏది ఓడి పోతుంది?

15. సగటు మనిషి దేనికోసం వస్తువులు కొంటున్నాడు?

16. పూర్వపు మన ఆటల్ని ఎలా మార్చుకున్నాడు?

17. బియ్యంలోని రాళ్ళలాగా కనిపించినవి ఏవి?

## III. తప్పొప్పులను గుర్తించి రాయండి

1. తెలుగులో ఇంగ్లీష్ పదాలను కలిపి మాట్లాడుతూ మన ప్రాణాలను నమిలి మింగుతున్నారు. (తప్పు / ఒప్పు)

2. ఇంగ్లీషు రైముల కుప్పిగంతులకింద తెలుగు పాటల ఊపిరి అణగదొక్క బడుతోంది. (తప్పు / ఒప్పు)

3. ఇప్పుడు అవసరాలకోసం మనిషి వస్తువులను కొంటున్నాడు. (తప్పు / ఒప్పు)

4. నేటి మానవుడు కాలు కదపకుండానే ప్రపంచమంతా తిరిగివస్తాడు. (తప్పు / ఒప్పు)

5. మనిషి ప్రపంచీకరణ విషబీజ ప్రభావాలను ఆహ్వానించాలి. (తప్పు / ఒప్పు)

6. మనదేశ పరిశ్రమలను మనం ప్రోత్సహించ కూడదు. (తప్పు / ఒప్పు)

7. మనదేశంలో మన దారిలోని అడ్డంకులను మనమే తొలగించుకొంటూ వెళితే గమ్యాన్ని చేరలేం. (తప్పు / ఒప్పు)

8. సహజమైన ఆకుల కంటే ఇంకా పచ్చని హైకూల్ని కంప్యూటర్‌లో తయారుచేస్తున్నారు. (తప్పు / ఒప్పు)

9. మన స్వదేశీ పరిశ్రమలను ప్రోత్సహించుకొంటే చాల మంచిది. (తప్పు / ఒప్పు)

## IV. ఖాళీలను పూరించండి

1. ................................ తుఫానులో సొంతముద్ర చెరిగిపోయిన వింతవస్తువును నేను.

2. గదిలో కూర్చొని ............................ ప్రకృతిని లాక్కొస్తాను.

3. బహుళ జాతుల కర చాలనాల్లో .................. చెయ్యిజారి పోతుంది.

4. ప్రపంచ వ్యాపార వైకుంఠపాళీలో ...................... పాము కాటేస్తుంది.

5. ........................ కామ దేవత ముందు తలను ఖండించు కొంటుంది.

6. ........................ దేశం మార్కెటులో అమ్మానాన్నల నుండి తప్పిపోతుంది.

7. .................... తనం ముందు అమ్మకం తనం ఓడిపోతుంది.

8. దేశం తల ఎత్తితే ........................ తగలాలి.

9. .......................... వచ్చిఅరచేతులో నిలవాలి.

10. ......................... నా గుప్పెట్లో నిలిబెడింది.

## V. జతపరచండి

| | |
|---|---|
| 1. ఆనాటి ఆటలు | అ) విమానరెక్కలు |
| 2. పకృతి చెట్టు | ఆ) దేశపటం |
| 3. వైకుంఠపాళీ | ఇ) హైకూ హరితపత్రం |
| 4. అనుబంధాలు | ఈ) పాంచకోళ్ళ |
| 5. కషాయం | ఉ) ఈనాటి వీడియోగేమ్స్ |

## VI. ప్రాజెక్టు పని

1. పాతకాలపు మనుష్యుల జీవినశైలిని మీ పెద్దలతో చర్చించి రాసుకొని రండి.
2. ఈ పాఠ్యాంశం ద్వారా మీరు తెలుసుకొన్న అంశాలను సొంతమాటల్లో చెప్పింది.

**ఈ ప్రశ్నావాళి రచయిత్రి : డా॥ పి. నీలవేణి**

❖ ❖ ❖

# గద్య భాగం


| | | |
|---|---|---|
| 1. | మన ఆటలు | 22 - 24 |
| 2. | అర్థ విపరిణామం | 25 - 28 |
| 3. | చాటువులు | 29 - 31 |
| 4. | వేమన కవిత్వము | 32 - 34 |
| 5. | నా జీవిత యాత్ర | 35 - 37 |
| 6. | జాతీయోద్యమ కవిత్వం | 38 - 40 |

# 1 మన ఆటలు



**- మల్లంపల్లి సోమశేఖర శర్మ**

## పాఠ్యభాగం - సంక్షిప్త పరిచయం

ఈ పాఠ్యభాగం రచయిత మల్లంపల్లి సోమశేఖర శర్మ (24.12.1891–07.01.1963). వీరు తొలితరం చారిత్రక పరిశోధకుల్లో ప్రముఖులు. తెలుగులోనూ, ఇంగ్లీషులోనూ వీరు రచనలు చేశారు. చారిత్రక వ్యాసాలు, అమరావతి స్తూపం, ఆంధ్రదేశ చరిత్ర సంగ్రహం, హిందూదేశ చరిత్ర వంటివి వీరి రచనల్లో ప్రముఖమైనవి. ఆంధ్ర విజ్ఞాన సర్వస్వం, కాకతీయ చరిత్ర రచనల్లోనూ, తెలుగు భాషా సమితి ప్రచురించిన 'తెలుగు సంస్కృతి' కూర్పులోనూ మల్లంపల్లి వారి భాగస్వామ్యం ఎన్నదగింది.

ఈ పాఠ్యభాగం 'తెలుగు సంస్కృతి' విజ్ఞాన సర్వస్వ సంపుటం నుంచి స్వీకరించబడింది. తెలుగు సంస్కృతిలో భాగమైన వివిధ రకాల ఆట పాటలకూ, విభిన్న వేడుకల విశిష్టతలకూ ఈ వ్యాసం అద్దం పడుతుంది. ప్రపంచీకరణ ప్రభావంతో సాంస్కృతికంగా మనం ఏమేమి కోల్పోతున్నామో విద్యార్థులకు తెలియచేయడం, వాటి పరిరక్షణకు పూనిక వహింప చేయడం ఈ పాఠ్యభాగం ఉద్దేశం.

## I. బహుళైచ్ఛిక ప్రశ్నలు

సరైన సమాధానాల్ని కుండలీకరణాలలో గుర్తించండి.

1. 'మన ఆటలు' పాఠ్యభాగ రచయిత ఎవరు? ( )
   అ) రావూరి భరద్వాజ. ఆ) మల్లంపల్లి సోమశేఖర శర్మ
   ఇ) రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ ఈ) సింగిరెడ్డి నారాయణరెడ్డి

2. పూర్వం బాలికలాడు ఆట ఏది? ( )
   అ) కోతికొమ్మచ్చి ఆ) చెడుగుడు ఇ) మల్లయుద్ధం ఈ) అచ్చనగండ్లు

3. రాయల అంతఃపురంలో మల్ల విద్య, కత్తిసాము, డాలు వాడడం నేర్చిన స్త్రీలు ఎంతమంది ఉన్నారు?( )
   అ) 12000 ఆ) 13000 ఇ) 10000 ఈ) 15000

4. కోతి కొమ్మచ్చి కి ఉన్న మరో పేరు? ( )
   అ) కంబాలాట ఆ) పుట్లచెండ్లు ఇ) క్రోలకోతులు ఈ) కందెన గుడి

5. చిలకమర్తి లక్ష్మీనరసింహం గారు ఏ పత్రికను నిర్వహించారు? ( )
   అ) విశాలాంధ్ర ఆ) సమగ్రాంధ్ర ఇ) దేశమాత ఈ) ఆంధ్రభూమి

6. సంక్రాంతి అనగా..? ( )

అ) చిన్న పండుగ ఆ) పెద్ద పండుగ ఇ) బాలికల పండుగ ఈ) బాలుర పండుగ

7. దాగిలి మూతలు ఆటను ఎవరు ఆడతారు? ( )

అ) బాలురు మాత్రమే ఆ) బాలికలు మాత్రమే ఇ) బాలబాలికలు ఈ) పెద్దలు

8. కాకతి రుద్రమదేవి కాక, రాజ్యపాలన చేసిన మరొక మహారాణి ఎవరు? ( )

అ) కోట గణపమదేవి ఆ) బండారు అచ్చమాంబ

ఇ) చిన్నమ్మ దేవి ఈ) తిమ్మమాంబ

9. గుర్రపు స్వారీలో ఉద్దండుడు ఎవరు? ( )

అ) దొడ్డారెడ్డి ఆ) సింగన్నరెడ్డి ఇ) భూపతి నాయుడు ఈ) హనుమారెడ్డి

10. 'హంసవింశతి' గ్రంథాన్ని ఎవరు రాశారు? ( )

అ) అయ్యలరాజు నారాయణామాత్యుడు ఆ) అయ్యలరాజు రామభద్రుడు

ఇ) పోతనామాత్యుడు ఈ) అల్లసాని పెద్దన

## II. ఒక్కమాటలో జవాబులు రాయండి

1. 'ఆంధ్ర విజ్ఞాన సర్వస్వం' గ్రంథాన్ని ఎవరితో కలిసి సోమశేఖరశర్మ రాశారు?
2. మార్కోపోలో, డ్వార్తి, బార్బోసా,న్యూనిజ్, కెప్టెన్ హెడా వీరందరూ ఎవరు?
3. మానవజాతికి చదరంగక్రీడను ప్రసాదించింది ఏ దేశము?
4. పశు ప్రదర్శనము, ఎద్దుల పందేల కోసం ఏర్పాటు చేసుకున్న మాన్యం పేరేమిటి?
5. కృష్ణదేవరాయలు బొడ్డుచర్ల తిమ్మనకు ఇచ్చిన అగ్రహారం పేరేమిటి?
6. మల్లవిద్యలో ప్రావీణ్యం సంపాదించిన ప్రథమశ్రేణి విద్యావంతులకు ఏమని పేరు?
7. కృష్ణదేవరాయలకు ఏ ఆట అంటే ఇష్టం?
8. 'అభిలషితార్థ చింతామణి' అనే నామాంతరం కలిగిన గ్రంథం ఏది?
9. చదరంగం ఆడే పలకకు ఏమని పేరు?
10. వర్తన పదం వాడుకలో ఏమయింది?

## III. తప్పొప్పులను గుర్తించండి

1. జెట్టిమల్లు అనే పదం నన్నయ ప్రయోగించాడు. (తప్పు / ఒప్పు)
2. అదనపు పాదాలు కలిగిన సీస పద్యానికి సీసమాలిక అని పేరు. (తప్పు / ఒప్పు)

3. పూర్వం ప్రతి గ్రామంలో గ్రామ సమూహిక మాన్యము ఉండేది. (తప్పు / ఒప్పు)

4. కోడిపందాలు ఆడే ప్రాంతానికి గెలుపెద్దుల మాన్యం అని పేరు. (తప్పు / ఒప్పు)

5. చతురంగ బలాలతో ఆడేది చదరంగము. చతురంగ బలాలు అనగా రథములు, గుఱ్ఱములు, ఏనుగులు, సైనికులు. (తప్పు / ఒప్పు)

6. ఓమనగుంటలు ఆధునిక క్రీడ. (తప్పు / ఒప్పు)

7. హిస్టరి ఆఫ్ ది రెడ్డి కింగ్‌డమ్స్ గ్రంథాన్ని మల్లంపల్లి సోమశేఖర శర్మ రాశారు. (తప్పు / ఒప్పు)

8. కొంత మంది వ్యక్తులు కలిసి పరుగెత్తే మృగాలను వల లేదా వస్త్రాన్ని అడ్డు పెట్టి వేటాడడాన్ని 'తెరవేట'అంటారు. (తప్పు / ఒప్పు)

10. 'దామెన వేట' అంటే బలమైన తాళ్లతో అల్లిన వల సహాయంతో జంతువులను వేటాడడం. (తప్పు / ఒప్పు)

## IV. ఖాళీలను పూరించండి

1. 'మన ఆటలు' .................................................... పాఠ్యభాగం నుండి గ్రహించబడింది.
2. ....................................... క్రీడ విజయనగర సామ్రాజ్య పతనం వరకు విరివిగా ఉంది.
3. దేవీ నవరాత్రులు.............................................................ఋతువులో చేస్తారు?
4. చిలకమర్తి లక్ష్మీ నరసింహం గారు ..........................................పత్రిక నిర్వహించారు?
5. పశు ప్రదర్శనము, ఎద్దుల పందేలు కొరకు ఏర్పాటు చేసుకున్న మాన్యము........................

## V. జతపరచండి

| | |
|---|---|
| 1. హిస్టరీ ఆఫ్ ది రెడ్డి కింగ్ డమ్స్ | అ) పెద్ద పండుగ |
| 2. పేయస్ | ఆ) దొడ్డారెడ్డి |
| 3. గుర్రపు స్వారీలో ఉద్దండుడు | ఇ) విదేశీ యాత్రికుడు |
| 4. భూలోకమల్ల సోమేశ్వర భూపతి | ఈ) మల్లంపల్లి సోమశేఖరశర్మ |
| 5. సంక్రాంతి | ఉ) కుంతల దేశాధీశుడు |

## VI. ప్రాజెక్టు పని

1. ప్రాచీన కాలంలోని ఆటలను 'హంసవింశతి' గ్రంథం ఆధారంగా మీ గురువులను అడిగి తెలుసుకోండి.

**ఈ ప్రశ్నావళి రచయిత : శ్రీ జి.రామచంద్రరావు**

❖ ❖ ❖

2

# అర్థ విపరిణామం

- స్ఫూర్తిశ్రీ



## పాఠ్యభాగం - సంక్షిప్త పరిచయం

ఈ పాఠ్యభాగం రచయిత స్ఫూర్తిశ్రీ (05.01.1928–19.11.2015). స్ఫూర్తిశ్రీ అనేది కలంపేరు. వీరి అసలు పేరు తోకల భాస్కరరావు. సాహిత్య సంబంధమైన శాస్త్ర గ్రంధాలను సరళతరం చేసి, తెలుగు జాతికి అందించిన ప్రముఖులు స్ఫూర్తిశ్రీ. భోజుడి సరస్వతీ కంఠాభరణాన్నీ, జయదేవుడి చంద్రాలోక సమున్మేషాన్నీ, క్షేమేంద్రుడి ఔచిత్య ప్రస్థానాన్నీ తెలుగు వారికి దగ్గరగా పరిచయం చేసిన పండితులు స్ఫూర్తిశ్రీ. బాల ప్రౌఢ వ్యాకరణాల వ్యాఖ్య, తెలుగు భాషా చరిత్ర, స్ఫూర్తిశ్రీ వ్యాసావళి వంటివి స్ఫూర్తిశ్రీ ప్రముఖ రచనలు. ప్రస్తుత పాఠ్యభాగం 'తెలుగు భాషా చరిత్ర' గ్రంథంలోని అర్థప్రకరణం నుండి స్వీకరించబడింది.

అర్థవిపరిణామం అంటే అర్థాలలోని మార్పు. పదాల అర్థాలలో ఈ మార్పులు ఎందుకు జరుగుతున్నాయి? ఏ విధంగా జరుగుతున్నాయి? అనే ఆసక్తికరమైన అంశాలకు ఈ పాఠ్యభాగంలో సమాధానాలు దొరుకుతాయి. ఈ జ్ఞానాన్ని అందించడం ద్వారా విద్యార్థులకు మాతృభాష పట్ల ఆసక్తినీ, అవగాహననూ పెంచడం ఈ పాఠ్యభాగం ఉద్దేశం.

## I. బహుళైచ్ఛిక ప్రశ్నలు

సరైన సమాధానాల్ని కుండలీకరణాలలో గుర్తించండి.

1. స్ఫూర్తిశ్రీ రచన ఏది? ( )

   అ) బాల ప్రౌఢ వ్యాకరణాల వ్యాఖ్య  ఆ) బాల వ్యాకరణం

   ఇ) ప్రౌఢ వ్యాకరణం  ఈ) ఏవీ కావు

3. అర్థ గ్రహణమునకు సాధనాలుగా ఏవి పనిచేస్తాయి? ( )

   అ) వృద్ధ వ్యవహారం  ఆ) ప్రసిద్ధార్థపదసాన్నిధ్యం

   ఇ) లుప్తోపదేశం  ఈ) అన్నీ

4. భాషా శాస్త్రజ్ఞులు అర్థ విపరిణామాలను ప్రధానంగా ఎన్ని విధాలుగా చెప్పారు? ( )

   అ) 3  ఆ) 4  ఇ) 5  ఈ) 6

5. 'చీర' అనే పదానికి ప్రాచీనకాల అర్థం ఏమిటి? ( )

   అ) స్త్రీ వస్త్రము  ఆ) వస్త్రము  ఇ) అ,ఆ  ఈ) ఏవి కావు

6. 'వ్యవసాయము' అనే పదానికి పూర్వపు అర్థం ఏమిటి? ( )

అ) పని ఆ) సేద్యము ఇ) ప్రయత్నము ఈ) అన్ని

7. ఉద్యోగ పర్వంలోని ఉద్యోగము అనే పదానికి అర్థమేమిటి? ( )

అ) జాబ్ ఆ) పని ఇ) ప్రయత్నము ఈ) అన్ని

8. 'దీపపు సెమ్మె' అనే మాటకు గల తెలుగు అర్థమేమిటి? ( )

అ) దీపానికి స్తంభము ఆ) దీపం పెట్టుకొనే స్తంభము

ఇ) దీపము నూనె ఈ) ఏవీ రాదు

9. 'ఛాందసుడు' అనగా తొలినాటి అర్థం ఏమిటి? ( )

అ) మూర్ఖుడు ఆ) పండితుడు

ఇ) వేదవిద్య తెలిసినవాడు ఈ) విద్య తెలిసిన వాడు

10. తగవులు పెట్టు స్వభావం గల వాడిని ఏమంటారు? ( )

అ) నారదుడు ఆ) ఇంద్రుడు ఇ) రాక్షసుడు ఈ) గంగిగోవు

11. సంకేతార్థంలో చురుకుదనాన్ని తెలిపే పదం ఏది? ( )

అ) గంగి గోవు ఆ) ఏదీ కాదు ఇ) లేడిపిల్ల ఈ) తాబేలు

12. సంకేతార్థంలో నడకను తెలిపే పదం ఏది? ( )

అ) లేడిపిల్ల ఆ) తాబేలు ఇ) గంగి గోవు ఈ) ఏది కాదు

13. సౌమ్యత్వానికి ఉదాహరణ ( )

అ) పరమపదించెను ఆ) శివైక్యము నొందెను ఇ) రెండూ సరైనవే ఈ) ఏదీ కాదు

14. 'దీపం కొండయెక్కినది' అనే పదాన్ని దేనికి బదులుగా వాడుతున్నారు? ( )

అ) దీపం కొండపైన ఉన్నప్పుడు ఆ) దీపం ఆరిపోయినపుడు

ఇ) రెండూ సరైనవే ఈ) ఏదీ కాదు

## II. ఒక్కమాటలో జవాబులు రాయండి

1. భోజుడి సరస్వతీ కంఠాభరణానికి తెలుగు వ్యాఖ్యానం రాసిందెవరు?

2. శబ్దమని దేనినంటారు?

3. 'అర్థ సంకోచము' అంటే ఏమిటి?

4. 'కృషి' పదానికి విస్తృతార్థాన్ని తెలపండి.

5. 'సీతారాము లిర్వురును నారచీరలు ధరించిరి' అను దానిలో 'చీర'కు గల అర్థమేమిటి?

6. 'అర్థ వ్యాకోచము' అంటే ఏమిటి?

7. 'మాఘము' అనగా ఏమిటి?

8. కిరాతార్జునీయ కావ్యాన్ని రాసిందెవరు?

9. 'గ్రామ్యత్వము' అంటే ఏమిటి?

10. తగవులు పెట్టేస్వభావం గల వారినేమంటారు?

11. 'సంకేతము'నకు ఉదాహరణ రాయండి

12. 'సౌమ్యత్వము' అంటే ఏమిటి?

13. 'ధర్మరాజు' అనే పేరు ఎవరికి పెడతారు?

14. 'ఎఱ్ఱ అగ్గిపుల్లలు' అనే పేరు ఎవరికి ఉంది?

15. 'శిశుపాలవధ' కావ్యం రాసిందెవరు?

16. స్ఫూర్తిశ్రీ అసలు పేరేమిటి?

## III. తప్పొప్పులను గుర్తించి రాయండి

1. అర్థము లేని ధ్వనిని శబ్దమని అంటారు. (తప్పు / ఒప్పు)

2. 'శుశ్రూష' గ్రామ్యత్వమునకు ఉదాహరణగా చెప్పవచ్చు. (తప్పు / ఒప్పు)

3. 'కృషిచేయువాడు కృషికుడై గుణమునొంది కర్షకుడు'గా మారిపోయింది. (తప్పు / ఒప్పు)

4. మందార తైలం, భృంగామలక తైలం, మాష తైలం లాంటి ప్రయోగం వలన 'తైలం' విశేషార్థబోధకత్వాన్ని నిలుపుకుంది. (తప్పు / ఒప్పు)

5. 'పాకీవాడు' అనే పదానికి 'పవిత్రము చేయువాడు' అనే అర్థముంది. (తప్పు / ఒప్పు)

## IV. ఖాళీలను పూరించండి

1. 'అర్థ విపరిణామం' పాఠ్యభాగ రచయిత ................................

2. 'అర్థ విపరిణామం' .................................. గ్రంథం నుండి స్వీకరించబడింది.

3. 'అర్థ విపరిణామం' అంటే ............................ అని అర్థం.

4. ........................... గ్రంథం క్షేమేంద్రుని ఔచిత్య సిద్ధాంతాన్ని వివరించింది.

5. స్ఫూర్తిశ్రీ అనేది ....................................

6. 'అర్థ విపరిణామం' రచయిత అసలు పేరు ..................................

7. 'కంపు' అనే పదం ............................ కు ఉదాహరణ.

8. ........................ అంటే వినాలి అనే కోరిక అని అర్థం.

9. 'తైలము' అనే అర్థ ............................. పదం.

10. ............................. అనే పదం స్నిగ్ధతాబోధకం.

11. పారశీకమునందు 'శమా' అంటే ........................... అని అర్థం

12. అర్థాలలో వచ్చు మార్పులను ..................... అని పిలుస్తారు.

13. సంకేతార్థంలో 'హరిశ్చంద్రుడు' అంటే ..............................

14. 'అగస్త్య భ్రాత' అనే పదానికి .............................. అని అర్థం.

15. యత్పుణ్యం అనే పదానికి ................................ అని అర్థం.

16. 'చచ్చెను' అనే పదానికి సౌమ్యత్వము తెలిపే పదాలు ..............................

## V. జతపరచండి

| | |
|---|---|
| 1. గ్రామ్యత్వము | అ) వ్యవసాయము |
| 2. అర్థ వ్యాకోచము | ఆ) యత్పుణ్యం |
| 3. సంకేతము | ఇ) వాసన |
| 4. సౌమ్యత్వము | ఈ) దేవానాం ప్రియ |
| 5. అర్థ సంకోచము | ఉ) తైలము |

## VI. ప్రాజెక్టు పని

1. విద్యార్థులు తమ వ్యవహార భాషలో గల అర్థ విపరిణామాలను మరికొన్నింటిని గుర్తించండి.

2. దేశకాల పరిస్థితులననుసరించి భాషలో వస్తున్న అర్థ విపరిణామాలను గుర్తించండి.

**ఈ ప్రశ్నావళి రచయిత : డా॥ బి. సుబ్బరత్నం**

❖ ❖ ❖

# 3 చాటువులు



**- సి. నారాయణ రెడ్డి**

## పాఠ్యభాగం - సంక్షిప్త పరిచయం

ఈ పాఠ్యభాగం రచయిత సి. నారాయణ రెడ్డి (29.07.1931-12.06.2017). జ్ఞానపీఠ అవార్డు గ్రహీత. సినారె అన్నది వీరి సంక్షిప్త నామం. వీరు గొప్ప కవి, మంచి రచయిత, లోతైన పరిశోధకుడు. అనేక సాహిత్య ప్రక్రియల్లో 70 కి పైగా గ్రంథాలను ప్రకటించారు. వీరు రచించిన వందలాది సినిమాపాటలు సాహిత్య గౌరవాన్ని పొందాయి. విశ్వంభర, కర్పూర వసంతరాయలు, నాగార్జున సాగరం, ఆధునిక కవిత్వము సంప్రదాయములు ప్రయోగములు వంటివి వీరి ప్రసిద్ధ రచనలలో కొన్ని. వీరి సమగ్ర సాహిత్యం 18 సంపుటాలుగా వెలువడింది. ప్రస్తుత పాఠ్య భాగం 18వ సంపుటం నుంచి స్వీకరించబడింది.

చాటువులు అంటే సరదాగా ఎప్పటికప్పుడు చెప్పుకొనే పద్యాలు. వీటిలో చమత్కారం, హాస్యంతో పాటు జీవిత వాస్తవాలు కూడా ఉంటాయి. వీటన్నింటినీ విద్యార్థులకు అందించడం ద్వారా వారి దృష్టిని చరిత్ర పుటల్లోకి మళ్ళించడం; ఒకనాటి తెలుగు వారి సజీవ సంస్కృతిని వారికి తెలియ చేయడం ఈ పాఠ్యభాగం ఉద్దేశం.

## I. బహుళైచ్ఛిక ప్రశ్నలు

సరైన సమాధానాల్ని కుండలీకరణాలలో గుర్తించండి.

1. 'చాటువులు' పాఠ్యభాగ రచయిత ఎవరు? ( )

   అ) బిరుదురాజు రామరాజు　　ఆ) శ్రీరంగం శ్రీనివాసరావు

   ఇ) సింగిరెడ్డి నారాయణరెడ్డి　　ఈ) దాశరథి కృష్ణమాచార్యులు

2. నారాయణరెడ్డి కలం పేరు ఏమిటి? ( )

   అ) సినారె　　ఆ) బంగోరె　　ఇ) ఆరుద్ర　　ఈ) అజంతా

3. సినారె జన్మస్థలం ఏది? ( )

   అ) అంబాజీపేట　　ఆ) హనుమాజీపేట　　ఇ) చిలకలూరిపేట　　ఈ) విస్సన్నపేట

4. కవి సరదాగా చెప్పిన పద్యం? ( )

   అ) సీస పద్యం　　ఆ) చాటు పద్యం　　ఇ) కంద పద్యం　　ఈ) తేటగీతి పద్యం

5. వేములవాడ భీమకవి కవిత్వం ఎటువంటిది? ( )

   అ) తిట్టు కవిత్వం　　ఆ) అభ్యుదయ కవిత్వం　　ఇ) భావ కవిత్వం　　ఈ) దిగంబర కవిత్వం

## II. ఒక్కమాటలో జవాబులు రాయండి

1. సినారె జన్మదినం ఎప్పుడు?
2. మీకు తెలిసిన సినారె కావ్యాలను మూడింటిని రాయండి?
3. నారాయణ రెడ్డి సిద్ధాంత గ్రంథం పేరేమిటి?
4. కవి కష్టసుఖాలు, మానావమానాలు ఎదుర్కొన్నప్పుడు చిమ్ముకు వచ్చే కవితా రూపాలేవి?
5. "చిన్న చిన్న రాళ్ళు చిల్లర దేవుళ్ళు
   నాగులేటి నీళ్ళు నాపరాళ్ళు
   సజ్జ జొన్న కూళ్ళు సర్పంబులును తేళ్ళు
   పల్లెనాటి సీమ పల్లెటూళ్ళు"
   అనే ప్రసిద్ధ చాటుపద్యం ఎవరిది?
6. విరివిగా చాటు పద్యాలు రాసిన కవి ఎవరు?
7. "వట్టిమ్రానుకి చిగురు పుట్టించగలను గిట్టించలను" అని ఏ కవి చెప్పాడు?
8. ఖడ్గతిక్కన ఎవరి పక్షాన యుద్ధం చేశాడు?
9. "శత్రువుకి వెన్ను చూపి వచ్చిన నీతో కలిపి ముగ్గురు ఆడవారిమి అయ్యాము" అని ఖడ్గతిక్కనతో ఎవరు అన్నారు?
10. "గాడిద నీవునున్ కవివి కాదు కదా" అనే చాటువు ఎవరిది?

## III. తప్పొప్పులను గుర్తించండి.

1. మంటలూ మానవుడు గ్రంథానికి సినారె కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందారు. (తప్పు / ఒప్పు)
2. విద్వదౌషధం అని శృంగారనైషధం కావ్యాన్ని అంటారు. (తప్పు / ఒప్పు)
3. 'కవిరాజు కంఠంబు కౌగిలించెను కదా పురవీధి నెదురెండ పొగడదండ' అనే చాటు పద్యం పెద్దనది. (తప్పు / ఒప్పు)
4. రంభ సైతం పల్నాడు ప్రాంతంలో ఏకులే వడుకుతుంది. (తప్పు / ఒప్పు)
5. బాదుల్లాఖాన్ పై పూసపాటి విజయరామరాజు విజయం సాధించాడు. (తప్పు / ఒప్పు)

## IV. ఖాళీలను పూరించండి

1. చాటువు అనగా ......................................................
2. తల్లి, భార్యల ఎత్తిపొడుపు మాటలకు సిగ్గుపడి ............................యుద్ధానికి వెళ్ళాడు.

3. పలనాట మన్మథుడైనా..................................తినక తప్పదని శ్రీనాథుడు వర్ణించాడు.

4. చాటు పద్యాల ద్వారా..............................కవి సాహితీ లోకంలో స్థానం సంపాదించుకున్నాడు.

5. ....................................కవి కర్ణాట దేశీయుల వేషాన్ని, భోజన విశేషాలను తెలియజేశాడు.

6. కొందరు చాటువుని.................................................................గా ఉచ్చరిస్తుంటారు.

7. చాటు పద్యాల్లో చమత్కార హాస్యాలతో పాటు................................................ఉంటాయి.

8. 'చేతవెన్నముద్ద చెంగల్వ పూదండ' అనేది ప్రసిద్ధ...............................................

9. పూర్వం దేశానికి ఒకరు.................................................................ఉన్నారు.

10. ..............................................................ప్రాంత భోజనాన్ని శ్రీనాథుడు వర్ణించాడు.

## V. జతపరచండి

| | |
|---|---|
| 1. జ్ఞానపీఠ పురస్కారం పొందిన కావ్యం. | అ) చేత వెన్న ముద్ద చంగల్వ పూదండ |
| 2. అడిదము సూరకవి. | ఆ) వేటూరి ప్రభాకర శాస్త్రి. |
| 3. చాటు పద్యాలను వెలుగులోకి తెచ్చారు. | ఇ) విశ్వంభర. |
| 4. సింగిరెడ్డి నారాయణరెడ్డి. | ఈ) పూసపాటి విజయరామరాజు ఆస్థాన కవి. |
| 5. ఆబాల గోపాలానికి తెలిసిన చాటుపద్యం. | ఉ) అధికార భాషా సంఘం మాజీ అధ్యక్షుడు. |

## VI. ప్రాజెక్టు పని


1. కొన్ని చాటు పద్యాలను సేకరించండి.

2. వేటూరి ప్రభాకరశాస్త్రి కూర్చిన చాటుపద్య మణిమంజరి పుస్తకం గురించి తెలుసుకోండి.

**ఈ ప్రశ్నావళి రచయిత : శ్రీ జి.రామచంద్రరావు**

❖ ❖ ❖

# 4 వేమన కవిత్వము



**- రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ**

## పాఠ్యభాగం - సంక్షిప్త పరిచయం

ఈ పాఠ్యభాగం రచయిత రాళ్ళపల్ల అనతకృష్ణ శర్మ (23.01.183-11.03.1979). సంగీత, సాహిత్యాలలో మంచి అభినివేశం ఉన్న పండితులు. గానకళాసింధు, గానకళానిధి, సంగీత రత్నాకర వంటి బిరుదులు వీరి సంగీత శాస్త్ర శేముషిని నిరూపిస్తాయి. నిగమశర్మ అక్క, నాచన సోమన నవీనగుణములు వంటి వ్యాసాలు వీరి విమర్శనా పటిమకు అద్దం పడతాయి. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో వేమనపై రాళ్ళపల్లి చేసిన ప్రసంగాలు వారి పరిశీలనా దృష్టిని పట్టి చూపిస్తాయి.

ప్రస్తుత పాఠ్యభాగం 'వేమన కవిత్వము' రాళ్ళపల్లి ఇచ్చిన ఉపన్యాస పరంపరలోనిదే. నిరంతరం నూతన వెలుగులు వెదజల్లడం వేమన కవిత్వం లక్షణం. ఈ కవిత్వం ద్వారా జీవితానికి కావలసిన శాస్త్రీయ దృక్పథాన్నీ, సామాజిక చింతననూ ఈనాటి విద్యార్థులకు అందించడం ఈ పాఠ్యభాగం ఉద్దేశం.

## I. బహుళైచ్ఛిక ప్రశ్నలు

సరైన సమాధానాల్ని కుండలీకరణాలలో గుర్తించండి.

1. 'వేమన కవిత్వము' పాఠ్యభాగ రచయిత ఎవరు? ( )

   అ) మల్లంపల్లి సోమశేఖరశర్మ  ఆ) రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ

   ఇ) డా.సి. నారాయణరెడ్డి  ఈ) స్ఫూర్తిశ్రీ

2. రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ ఏ జిల్లాకు చెందినవారు? ( )

   అ) తూర్పుగోదావరి  ఆ) అనంతపురం  ఇ) చిత్తూరు  ఈ) గుంటూరు

3. కింది వాటిలో రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ రాసిన వ్యాసం ఏది? ( )

   అ) నిగమశర్మ అక్క  ఆ) నాచన సోముని నవీనగుణములు

   ఇ) రాయలనాటి రసికత  ఈ) పైవన్నీ

4. 1928లో రాళ్ళపల్లి వేమనపై ఏడు రోజులు ఎక్కడ ఉపన్యసించారు? ( )

   అ) మైసూరు మహారాజా కళాశాల  ఆ) ఆంధ్ర విశ్వవిద్యాలయం

   ఇ) శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం  ఈ) ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

5. కాళిదాసు రాసిన ఏ కావ్యాన్ని రాళ్ళపల్లి ఆంధ్రీకరించారు? ( )

అ) కుమారసంభవం ఆ) రఘువంశం

ఇ) మేఘసందేశం ఈ) ఋతుసంహారం

6. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం రాళ్ళపల్లిని దేనితో సత్కరించింది? ( )

అ) గౌరవ డాక్టరేట్ ఆ) గానకళా సింధు

ఇ) గానకళానిధి ఈ) డి.లిట్. పట్టా

7. వేమన పద్యాలలోని ఛందస్సు ఏది? ( )

అ) ఆటవెలది ఆ) తేటగీతి ఇ) కందం ఈ) సీసం

8. రాళ్ళపల్లి ఎవరి కీర్తనలను స్వరపరిచారు? ( )

అ) అన్నమయ్య ఆ) త్యాగయ్య ఇ) రామదాసు ఈ) క్షేత్రయ్య

## II. ఒక్కమాటలో జవాబులు రాయండి

1. రాళ్ళపల్లి సంస్కృత విద్యను ఎక్కడ అభ్యసించారు?
2. రాళ్ళపల్లి తెలుగు పండితుడుగా ఉద్యోగ జీవితాన్ని ఎక్కడ ప్రారంభించారు?
3. 'సారస్వతాలోకము' ఎవరు రాశారు?
4. 'ఊరక కృతుల్ రచింపుమటన్న శక్యమే?' అన్న దెవరు?
5. వేమన పేరును ఆంధ్ర దేశంలో 'ఆచంద్రార్కం'గా చేసినవి ఏవి?
6. వేమన నీతులకు మూలం ఏది?
7. ఎవరికి దానం చేయవచ్చని వేమన చెప్పాడు?
8. ప్రాచీన నాటకాలలోని హాస్య పాత్ర ఏది?

## III. తప్పొప్పులను గుర్తించండి

1. రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ సంగీత, సాహిత్యాల్లో సవ్యసాచి. (తప్పు / ఒప్పు)
2. అనంతకృష్ణశర్మ స్వగ్రామం అనంతపురం జిల్లా, కల్యాణదుర్గం దగ్గర ఉన్న రాళ్ళపల్లి (తప్పు / ఒప్పు)
3. వేమన ఇతరులు తృప్తి పడాలని కవిత్వం రాశాడు. (తప్పు / ఒప్పు)
4. వేమన 'తీవ్రములైన భావములు, అడ్డులేని నాలుక కలవాడు. (తప్పు / ఒప్పు)

5. వేమన కవిత్వంలో హాస్యం ఉండదు. (తప్పు / ఒప్పు)

6. వేమన గొప్ప బోధకుడు, సంస్కర్త. (తప్పు / ఒప్పు)

7. కన్యాదానం నేడు వర దానంగా పరిణమించింది. (తప్పు / ఒప్పు)

## IV. ఖాళీలను పూరించండి

1. తెలుగులో ............................ విమర్శకు తొలినాటి మార్గదర్శకులు రాళ్ళపల్లి.
2. రాళ్ళపల్లికి తొలి గురువు ...............................
3. కావ్యాలు రాయడానికి మొదటి ఫలాలు కీర్తి; ............................
4. వేమన చెప్పే ప్రతి న్యాయానికీ ఒక ............................ తప్పక ఉంటుంది.
5. దర్శనములు వేరు .................................. ఒక్కటి .
6. ప్రాచీన ప్రహసనాలలో ప్రధాన రసం ..........................
7. 'లోభి వాని నడుగ ............................... లేదయా' !
8. 'జీవి జీవిఁజంప ............................... చంపుటె యగు'
9. 'చంపఁదగినయట్టి శత్రువు తనచేత చిక్కెనేని ............................ చేయరాదు'
10. 'కొండ యద్దమందు ............................... యుండదా?'

## V. జతపరచండి

| | |
|---|---|
| 1. కన్యాశుల్కం | అ) రాళ్ళపల్లి |
| 2. అచ్చ తెనుగు | ఆ) వేమన |
| 3. మీరాబాయి | ఇ) గురజాడ |
| 4. తండ్రి వంక వారు | ఈ) విదూషకుడు |
| 5. హాస్యం | ఉ) దాయాది పగవారు |


## VI. ప్రాజెక్టు పని

1. కొన్ని వేమన పద్యాలు సేకరించి కంఠస్థం చేయండి.

**ఈ ప్రశ్నావళి రచయిత : డా॥ ఎ. సుబ్రహ్మణ్యం రెడ్డి**

❖ ❖ ❖

# 5 నా జీవిత యాత్ర



**- రావూరి భరద్వాజ**

## పాఠ్యభాగం – సంక్షిప్త పరిచయం

ఈ పాఠ్యభాగం రచయిత డా॥ రావూరి భరద్వాజ (05.07.1927-18.10.2019). ఎనిమిదో తరగతి కూడా పూర్తి చేయని భరద్వాజ దేశంలో అత్యున్నతమైన జ్ఞానపీఠ అవార్డు పొందడం చాలా అరుదైన విషయం. వివిధ పత్రికలలో, వివిధ హోదాలలో పనిచేసిన భరద్వాజ విభిన్న ప్రక్రియలలో వందలాది రచనలు చేశారు. 400 పైగా కథలు రాశారు. పాకుడురాళ్ళు, కాదంబరి, ఇదంజగత్, కరిమింగిన వెలగపండు వంటివి వీరి ప్రముఖ నవలలు.

ప్రస్తుత పాఠ్యభాగం భరద్వాజ రాసుకున్న 'నాగురించి నాలుగు మాటలు' అనే వ్యాసానికి సంక్షిప్తరూపం. ఈ పాఠ్యభాగం జీవితాల్లో ఎదురయ్యే విఘాతాలను ఎలా ఎదుర్కోవాలో నేర్పుతుంది. జీవితాన్ని ఎలా జీవించాలో తెలియ చేస్తుంది. శోకాల మరుగున దాగిన సుఖాల్ని గుర్తు చేస్తుంది. ఊహించని విజయాలకు చేరుస్తుంది. ఈ స్ఫూర్తిని విద్యార్థుల్లో కలిగింపచేయడం ఈ పాఠ్యభాగం ఉద్దేశం.

## I. బహుళైచ్ఛిక ప్రశ్నలు

సరైన సమాధానాల్ని కుండలీకరణాలలో గుర్తించండి.

1. నా జీవిత యాత్ర పాఠ్యభాగ రచయిత ఎవరు? ( )

   అ) డా. సి.నారాయణరెడ్డి  ఆ) త్రిపురనేని మధుసూదనరావు

   ఇ) రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ  ఈ) డా. రావూరి భరధ్వాజ

2. రావూరి భరద్వాజ పైచదువులు చదవలేక పోవడానికి కారణం? ( )

   అ) పేదరికం  ఆ) వివాహం  ఇ) ఆసక్తిలేకపోవడం  ఈ) కళాశాలలు దూరంగా ఉండటం

3. రావూరి భరద్వాజ ఏయే పత్రికల్లో పనిచేశాడు? ( )

   అ) దీనబందు  ఆ) జమీన్ రైతు, జ్యోతి

   ఇ)సమీక్ష, యువ  ఈ) పై అన్నింటిలోనూ

4. రావూరి భరద్వాజ తన జీవితకాలంలో ఎన్ని రచనలు చేసినట్లు తెలుస్తోంది? ( )

   అ) 14  ఆ) 240  ఇ) 340  ఈ) 50

5. జ్ఞానపీఠ అవార్డు అందుకున్న రావూరి భరద్వాజ నవల ఏది? ( )

అ) పాకుడురాళ్ళు ఆ) కాదంబరి

ఇ) ఇందం జగత్ ఈ) కరిమ్రింగిన వెలగపండు

## II. ఒక్కమాటలో జవాబులు రాయండి

1. రావూరి భరద్వాజ తల్లిదండ్రులు ఎవరు?
2. రావూరి భరద్వాజ జన్మ స్థలమేది?
3. రావూరి భరద్వాజ ఏ తరగతితో విద్యను ఆపేశాడు?
4. సినిమా ప్రపంచాన్ని చిత్రించిన భరద్వాజ నవల ఏది?
5. భరద్వాజకు చదువు పట్ల ఆసక్తి కలిగించిన సంఘటన ఏది?
6. ప్రజామిత్ర వారపత్రికలో అచ్చయిన భరద్వాజ తొలి కథ ఏది?
7. భరద్వాజకు జమీన్ రైతు పత్రికలో ఉద్యోగం ఇప్పించింది ఎవరు?
8. భరద్వాజకు పిల్లను ఇవ్వడానికి ముందుకొచ్చింది ఎవరు?
9. రావూరి భరద్వాజ భార్య పేరేమిటి?
10. ఆ మహానగరం నుండి, అక్కడి మనుషులనుండి నేను చాలా నేర్చుకున్నాను అని భరద్వాజ ఏ నగరం గురించి చెప్పాడు?

## V. తప్పొప్పులను గుర్తించి రాయండి

1. రావూరి భరద్వాజ సోవియట్ రష్యాలో పర్యటించాడు. (తప్పు / ఒప్పు)
2. రాగిణి అనే భరద్వాజ పుస్తకానికి చలం పరిచయం రాశాడు. (తప్పు / ఒప్పు)
3. 'నిజం చెప్పిన వాడికి పిడికెడు మెతుకులు దొరుకుతాయి అనే నమ్మకం నాకు ఉంది' అని భరద్వాజ అన్నాడు. (తప్పు / ఒప్పు)
4. "సర్వ ప్రాణులు సుఖపడాలి" అని భరద్వాజ ఆకాంక్షించాడు. (తప్పు / ఒప్పు)
5. 'కరిమింగిన వెలగపండు' నవల భరద్వాజ రాశాడు. (తప్పు / ఒప్పు)

## IV. ఖాళీలను పూరించండి

1. భరద్వాజ మిలటరీలో..........................నిపుణుడిగా కొంతకాలం పనిచేశాడు.
2. భరద్వాజ..........................కి పైగా కథలు రాశాడు.

3. రావూరి భరద్వాజ రాసిన తొలి కథ..............................

4. భరద్వాజ తెలుగు ప్రసంగ కార్యక్రమాల ప్రయోక్తగా.....................లో పనిచేశాడు.

5. భరద్వాజ రాసిన పాకుడురాళ్ళు నవలకు ఇది ................... లభించింది.

6. ఆంధ్ర విశ్వవిద్యాలయం భరద్వాజను .....................తో గౌరవించింది.

7. దీనబంధు వారపత్రికను............................ప్రారంభించాడు.

## V. జతపరచండి

| | |
|---|---|
| 1. పాకుడురాళ్ళు | అ) కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు |
| 2. కొత్త చిగుళ్లు | ఆ) రాష్ట్ర సాహిత్య అకాడమీ అవార్డు |
| 3. విజయ విలాసం | ఇ) జి. వి. చలం |
| 4. జీవన సమరం | ఈ) కొల్లూరు వెంకటేశ్వర్లు |
| 5. గోపీచంద్ | ఉ) భరద్వాజ రెండో కొడుకు |

## VI. ప్రాజెక్టు పని

1. తెలుగులో ఏయే కావ్యాలకు, ఎవరెవరికి జ్ఞానపీఠ అవార్డులు వచ్చాయో తెలుసుకొని రాయండి.

**ఈ ప్రశ్నావళి రచయిత : డా ॥ ఎ. సుబ్రహ్మణ్యం రెడ్డి**

❖ ❖ ❖

# 6 జాతీయోద్యమ కవిత్వం



**- త్రిపురనేని మధుసూదనరావు**

## పాఠ్యభాగం - సంక్షిప్త పరిచయం

ఈ పాఠ్యభాగం రచయిత త్రిపురనేని మధుసూదనరావు (14.01.1937-08.10.2004). ప్రథమ శ్రేణి మార్క్సిస్టు విమర్శకులు. కళాశాల అధ్యాపకులుగా సుదీర్ఘ అనుభవం ఉన్న త్రిపురనేని అనేక విమర్శనా గ్రంథాలు ప్రకటించారు. కవిత్వం చైతన్యం, సాహిత్యంలో వస్తు శిల్పాలు, గతితార్కిక మానవతా వాదం వంటివి వాటిలో ప్రముఖమైనవి. వీరి రచనలన్నీ 'త్రిపురనేని సాహిత్య సర్వస్వం' పేరుతో మూడు సంపుటాలుగా వెలువడ్డాయి.

ప్రస్తుత పాఠ్యభాగం 'సాహిత్యంలో వస్తు శిల్పాలు' గ్రంథంలోని వ్యాసానికి సంక్షిప్త రూపం. చరిత్ర, దేశం, సాహిత్యం వంటి విషయాల పట్ల విద్యార్థుల్లో మక్కువను, శాస్త్రీయ అవగాహనను పెంచడం ఈ పాఠ్యాభాగం ఉద్దేశం.

## I. బహుళైచ్ఛిక ప్రశ్నలు

సరైన సమాధానాన్ని కుండలీకరణాలలో గుర్తించండి.

1. హోంరూల్ ఉద్యమాల్ని నడిపింది ఎవరు? ( )

అ) అనిబిసెంట్ ఆ) సురేంద్రనాథ్ బెనర్జి ఇ) తిలక్ ఈ) అ మరియు ఇ

2. త్రిపురనేని మధుసూదనరావు ఎవరి మనుమడు? ( )

అ) త్రిపురనేని గోపిచంద్ ఆ) త్రిపురనేని తిరుమలరావు

ఇ) త్రిపురనేని రామస్వామి చౌదరి ఈ) త్రిపురనేని కల్యాణరావు

3. త్రిపురనేని మధుసూదనరావు రచన ఏది? ( )

అ) కవిత్వం చైతన్యం ఆ) సాహిత్యంలో వస్తుశిల్పాలు

ఇ) మార్క్సిజం సాహిత్య విమర్శ ఈ) పైవన్నీ

4. సిపాయిల తిరుగుబాటుకు నాయకత్వం వహించింది ఎవరు? ( )

అ) ఝాన్సీ లక్ష్మీబాయి ఆ) నానాసాహెబ్ ఇ) బహదూర్‌షా ఈ) పైవారందరూ

5. మితవాద రాజకీయ నాయకులు ఎవరు? ( )

అ) దాదాభాయి నౌరోజీ ఆ) పి.యం.మెహతా ఇ) సురేంద్రనాథ్ బెనర్జీ ఈ) పైవారందరూ

6. 'నేల దున్నుదమన్న జాలతరము పన్ను; నీరు గావలెనన్న నీటిపన్ను' అని ( )
ఆనాటి పన్నులను పేర్కొన్నది ఎవరు?

అ) చిలకమర్తి ఆ) బలిజేపల్లి ఇ) గరిమెళ్ళ ఈ) చుక్కబొట్ల సత్యనారాయణ

7. 'పాంచాల దేశీయ భక్త హంతకులైన చెడుగు ధూర్తులను శిక్షించు వరకు' అని ( )
చైతన్య గీతికను ఆలపించింది ఎవరు?

అ) చిల్లరిగె శ్రీనివాసరావు ఆ) బలిజేపల్లి
ఇ) చిలకమర్తి ఈ) చెన్నాప్రగడ భానుమూర్తి

8. 'దయ్యమునకు నిముడు అలదయ్యరను నధముడు' అని 'దయ్యరును' తిట్టింది ఎవరు? ( )

అ) బలిజేపల్లి ఆ) చిలకమర్తి ఇ) గరిమెళ్ళ ఈ) చుక్కబొట్ల

9. 'మాకొద్దీ తెల్లదొరతనము' అనే పాట రాసింది ఎవరు? ( )

అ) గరిమెళ్ళ ఆ) చుక్కబొట్ల ఇ) బలిజేపల్లి ఈ) చిలకమర్తి

10. 'వందన మిదె గైకొనుమీ – భారత జననీ' అనే గేయ రచయిత ఎవరు? ( )

అ) బలిజేపల్లి ఆ) చిలకమర్తి ఇ) గరిమెళ్ళ ఈ) చుక్కబొట్ల

## II. ఒక్కమాటలో జవాబులు రాయండి

1. సిపాయిల తిరుగుబాటుకు ఢిల్లీలో నాయకత్వం వహించింది ఎవరు?
2. ఇండియన్ అసోసియేషన్‌ను ఎవరు ఏర్పాటు చేశారు?
3. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ స్థాపకుడెవరు?
4. భారత జాతీయోద్యమానికి కేంద్రంగా పనిచేసిన సంస్థ ఏది?
5. 1905లో బెంగాల్‌ను విభజించింది ఎవరు?
6. బెంగాల్ విభజనను ఎప్పుడు రద్దు చేశారు?
7. వందేమాతర ఉద్యమ సమయంలో ఆంధ్ర ప్రాంతంలో పర్యటించింది ఎవరు?
8. భరత ఖండంబు చక్కని పాడియావు అనే పద్యం ఎవరు చెప్పారు?

## III. తప్పొప్పులను గుర్తించండి

1. త్రిపురనేని మధుసూదనరావు కృష్ణా జిల్లాలో జన్మించారు. (తప్పు / ఒప్పు)
2. ప్రజల్లో పెరుగుతున్న అశాంతికి ఉపశమనంగా బ్రిటన్ సామ్రాజ్యాన్ని సుస్థిరం చేయడానికే ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ స్థాపించారు. (తప్పు / ఒప్పు)

3. మితవాద రాజకీయాలను టీ పార్టీ రాజకీయాలు అని కూడా అంటారు. (తప్పు / ఒప్పు)

4. దేశ ప్రధాన సమస్య ఆర్థిక సమస్య అని మితవాదులు గుర్తించారు. (తప్పు / ఒప్పు)

5. హోం రూల్ ఉద్యమం హిందూ ముస్లింలను వేరుచేసింది. (తప్పు / ఒప్పు)

6. బిపిన్ చంద్రపాల్ ఇంగ్లీషు ఉపన్యాసాలను గరిమెళ్ళ సత్యనారాయణ తెలుగులోకి అనువాదం చేసారు. (తప్పు / ఒప్పు)

7. 'వందనమిదె గైకొనుమీ భారత జననీ' గీతికను గరిమెళ్ళ సత్యనారాయణ రాశారు. (తప్పు / ఒప్పు)

## IV. ఖాళీలను పూరించండి

1. జాతీయోద్యమ కవిత్వం అనే పాఠ్యభాగ రచయిత..............................

2. త్రిపురనేని మధుసూదనరావుకు...........................తత్త్వ శాస్త్రంలో అభినివేశం ఉండేది.

3. జాతీయోద్యమ కవిత్వం అనే పాఠం............................గ్రంథంలోని వ్యాసానికి సంక్షిప్తరూపం.

4. సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాన్ని............................అంటారు.

5. సిపాయిల తిరుగుబాటు........................సంవత్సరంలో జరిగింది.

## V. జతపరచండి

| | |
|---|---|
| 1. ఇండియన్ అసోసియేష,న్ | అ) 1912 |
| 2. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ | ఆ) 1876 |
| 3. మితవాద రాజకీయాలు | ఇ) 1885 |
| 4. బెంగాల్ విభజన | ఈ) 1885-1905 |
| 5. ఢిల్లీ రాజధాని | ఉ) 1905 |

## VI. ప్రాజెక్టు పని

1. భారత దేశ జాతీయోద్యమ కవిత్వం గురించి వచ్చిన పుస్తకాలను సేకరించి చదవండి.

**ఈ ప్రశ్నావళి రచయిత : డా॥ ఎ. సుబ్రహ్మణ్యం రెడ్డి**

❖ ❖ ❖

# వ్యాకరణం


| | | |
|---|---|---|
| 1. | భాషాభాగాలు | 41 - 42 |
| 2. | వాక్య విజ్ఞానం | 43 - 45 |
| 3. | ఛందస్సు | 46 - 50 |
| 4. | అలంకారాలు | 51 - 54 |

# 1 భాషాభాగాలు

## I. బహుళైచ్ఛిక ప్రశ్నలు

సరైన సమాధానాల్ని కుండలీకరణాలలో గుర్తించండి.

1. 'రవి' అనునది ( )

   అ) నామవాచకం ఆ) సర్వనామం ఇ) క్రియ ఈ) విశేషణం

2. భాషాభాగాలు ప్రధానంగా ఎన్ని రకాలు? ( )

   అ) 3 ఆ) 4 ఇ) 5 ఈ) 6

3. క్రియ అంటే ఏమిటి? ( )

   అ) పేర్లను తెలియజేస్తుంది ఆ) విశేషణాన్ని తెలియజేస్తుంది

   ఇ) పనిని తెలియజేస్తుంది ఈ) సర్వనామాలను తెలియజేస్తుంది

4. 'పొయ్యి మీద పిల్లి కూర్చుంది' లో అవ్యయాన్ని గుర్తించండి. ( )

   అ) పొయ్యి ఆ) మీద ఇ) పిల్లి ఈ) కూర్చుంది

5. సర్వనామాన్ని గుర్తించండి. ( )

   అ) ఆమె ఆ) వాడు ఇ) బాలుడు ఈ) పైవన్నీ

## II. ఒక్కమాటలో జవాబులు రాయండి

1. నామవాచకం లక్షణాన్ని తెలియజేయండి?
2. 'తిరుపతి పుణ్యక్షేత్రం'లో నామవాచకాన్ని గుర్తించండి
3. మీకు తెలిసిన విశేషణాలు మూడింటిని రాయండి?
4. సర్వనామం అనగా ఏమిటి?
5. 'అతని తమ్ముడు సాక్షాత్తూ లక్ష్మణుడే'. ఇందులో సర్వనామం ఏది?
6. మూడు సర్వనామ పదాలను రాయండి?
7. మూడు అవ్యయ పదాలు రాయండి?
8. 'అమరవీరుల త్యాగ ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చింది'. దీనిలో క్రియను గుర్తించండి?
9. 'అవ్యయం' అంటే ఏమిటి?

10. 'ఆహా! రామరావణ యుద్ధమే యుద్ధం'. ఇందులో అవ్యయాన్ని తెలపండి?

11. 'తేనెలొలికే భాష తెలుగు'. ఇందులో విశేషణం ఏది?

## III. తప్పొప్పులను గుర్తించండి

1. 'గంగానది పవిత్రమైనది' ఈ వాక్యంలో గంగానది విశేషణం. (తప్పు / ఒప్పు)
2. 'గాంధీ మహాత్ముడు' లో విశేషణం లోపించింది. (తప్పు / ఒప్పు)
3. 'వారు వీరు ఇరుగుపొరుగు' ఈ వాక్యంలో 'వారు వీరు' సర్వనామ పదాలు. (తప్పు / ఒప్పు)
4. 'అయ్యో! పరీక్షాసమయం పూర్తయింది'లో పూర్తయింది అవ్యయం. (తప్పు / ఒప్పు)
5. 'కరోనా కారణంగా ప్రపంచం తల్లక్రిందులైంది'లో క్రియ తల్లక్రిందులు. (తప్పు / ఒప్పు)
6. గుణాన్ని తెలిపే పదాలను విశేషణాలు అంటారు. (తప్పు / ఒప్పు)

## IV. ఖాళీలను పూరించండి

1. '..............................ఆదర్శ దంపతులు' నామవాచక పదాలు రాసి వాక్యాన్ని పూర్తి చేయండి.
2. 'గోధూళి వేళ ఇంటికి బంధువులు..............................' క్రియా పదంతో వాక్యాన్ని పూరించండి.
3. '....................................చేతికి ఎముక లేదు' లో ఖాళీని సర్వనామ పదంతో పూరించండి.
4. 'ఆమె....................................................ఉంది' విశేషణంతో వాక్యాలు రాయండి.
5. ..............................................................తెలుగు అక్షరాలు ముత్యాలవలే ఉంటాయి.

## V. జతపరచండి

| | |
|---|---|
| 1. విశేషణం | అ) వచ్చాడు |
| 2. క్రియ | ఆ) రాఘవుడు |
| 3. అవ్యయం | ఇ) గొప్పవాడు |
| 4. సర్వనామం | ఈ) అయ్యో |
| 5. నామవాచకం | ఉ) ఇతడు |

## VI. ప్రాజెక్టు పని

1. భాషా భాగాలు రాసిన చార్టును తయారు చేయండి.
2. తెలుగులో ఉన్న భాషాభాగాలకు ఇంగ్లీషు పేర్లు కనుక్కోండి.

**ఈ ప్రశ్నావళి రచయిత : శ్రీ జి.రామచంద్రరావు**

❖ ❖ ❖

# 2 వాక్య విజ్ఞానం

## I. బహుళైచ్ఛిక ప్రశ్నలు

సరైన సమాధానాల్ని కుండలీకరణాలలో గుర్తించండి.

1. వాక్యానికి ఎన్ని నిబంధనలు ఉన్నాయి? ( )
   అ) రెండు. ఆ) మూడు ఇ) నాలుగు. ఈ) ఐదు
2. వాక్య నిబంధనలలో లేనిది ఏది? ( )
   అ) యోగ్యత ఆ) ఆసత్తి ఇ) అనురక్తి ఈ) ఆకాంక్ష
3. 'శర్మ గాయాన్ని మట్టితో శుభ్రం చేస్తున్నాడు' అనే వాక్యంలో ఏమి లోపించింది? ( )
   అ) ఆకాంక్ష ఆ) యోగ్యత ఇ) ఆసత్తి ఈ) ఏమీ లోపించలేదు
4. భిన్నమైన దానిని గుర్తించండి ( )
   అ) సామాన్య వాక్యం ఆ) సంయుక్త వాక్యం ఇ) సంయోగ వాక్యం ఈ) సంశ్లిష్ట వాక్యం
5. వాక్యంలో కొన్ని అప్రధాన వాక్యాలు ఒక ప్రధాన వాక్యంతో కలిసి ఉంటే అది? ( )
   అ) సంయోగ వాక్యం ఆ) సంశ్లిష్ట వాక్యం ఇ) సంయుక్త వాక్యం ఈ) సామాన్య వాక్యం
6. 'దాత సర్వస్వం కోల్పోయినప్పటికీ చిరునవ్వులు చిందిస్తాడు' – ఇది ఏ వాక్యం? ( )
   అ) సంయుక్త వాక్యం ఆ) సామాన్య వాక్యం ఇ) సంశ్లిష్ట వాక్యం ఈ) అసామాన్య వాక్యం
7. వాక్యం పూర్తి చేయడం వలన వినే వ్యక్తికి ఏమి తీరుతుంది? ( )
   అ) ఆకాంక్ష ఆ) ఆసత్తి ఇ) ఆలోచన ఈ) యోగ్యత
8. 'త్యాగయ్య రాముడిని సేవించి ముక్తిని పొందాడు' – ఇది ఏ వాక్యం? ( )
   అ) సామాన్య వాక్యం ఆ) సంయోగ వాక్యం ఇ) సంయుక్త వాక్యం ఈ) సంశ్లిష్ట వాక్యం
9. ఆసత్తి అనగా..? ( )
   అ) నెమ్మదిగా పలకడం ఆ) పదాలు నిర్దిష్ట క్రమంలో వెనువెంటనే రావడం
   ఇ) కొన్ని పదాలు విడిచిపెట్టడం ఈ) హడావిడిగా మాట్లాడడం
10. 'గాంధీ న్యాయవాద వృత్తిని చేపట్టాడు' ఇది ఏ వాక్యం? ( )
   అ) సంయోగ వాక్యం ఆ) సామాన్య వాక్యం ఇ) సంశ్లిష్ట వాక్యం ఈ) సంయుక్త వాక్యం

## II. ఒక్కమాటలో జవాబులు రాయండి

1. 'గాయం అయింది ఆడుతుంటే కబడ్డీ మొన్న నాకు' - ఇది పదాల సమాహారమే కానీ వాక్యం కాదు ఎందుచేత?
2. పదాలను అనిర్దిష్ట క్రమంలో ఉంచి సొంతంగా ఒక వాక్యం రాయండి?
3. వాక్యానికి సరైన అర్థం ఉంటే అది ఏ వాక్యం?
4. ఒక సామాన్య వాక్యం రాయండి?
5. ఒక క్రియారహిత వాక్యాన్ని రాయండి?
6. 'రైతులు పొలం దున్ని నాట్లు వేశారు' ఇది ఏ వాక్యం?
7. 'సీతా...రామ...లక్ష్మణులు...అడవికి... వెళ్ళారు'-అంటూ పదాల మధ్య ఎక్కువ విరామం ఇచ్చి మాట్లాడితే అది ఏ వాక్య నిబంధన లోపించినట్లు?
8. 'నిన్న నేను పార్క్ కి...' అని మీ స్నేహితుడు వాక్యాన్ని పూర్తి చేయకుండా వదిలేశాడు. శ్రోతగా నీకు కలిగే ఇబ్బంది పేరు ఏమిటి?
9. సమ ప్రాధాన్యం గల రెండు, అంతకంటే ఎక్కువ వాక్యాలు కలిసి ఒక వాక్యంగా ఏర్పడితే అది ఏవాక్యం?
10. 'ఆకాశం మేఘావృతమై ఉన్నా వర్షించడం లేదు' - ఇది ఏ వాక్యం?

## III. తప్పొప్పులను గుర్తించండి

1. యోగ్యత అనగా వాక్యానికి సరైన అర్థం ఉండటం. (తప్పు / ఒప్పు)
2. సంశ్లిష్ట వాక్యం అనగా క్రియారహిత వాక్యం. (తప్పు / ఒప్పు)
3. వాక్యాలు స్థూలంగా మూడు రకాలు. (తప్పు / ఒప్పు)
4. భారతీయులు ఓట్లు వేసి ప్రభుత్వాన్ని ఎన్నుకుంటారు. (తప్పు / ఒప్పు)
5. 'నగలు ఆమె ధరించడం చేత ఉంది అందంగా' ఇది వాక్యమే. (తప్పు / ఒప్పు)

## IV. ఖాళీలను పూరించండి

1. వాక్యానికి ................................................................ నిబంధనలు ఉంటాయి.
2. .................................................... లేకుండా కూడా సామాన్య వాక్యాలు ఉంటాయి.
3. కొన్ని అప్రధాన వాక్యాలు ఒక ప్రధాన వాక్యంతో కలిసి ఏర్పడేది ................................
4. వాక్యాన్ని పూర్తి చేయకపోవడంచేత .................................................... తీరడం లేదు.

5. 'రమ తన స్నేహితులతో నిన్న ...................... ఊరు ........................... వెళ్ళాను' అంటూ ఎక్కువ విరామం తీసుకుంటూ వాక్యాన్ని పూర్తి చేసింది. ఆమె మాటల్లో ఏ వాక్య నిబంధన లోపించింది?

## V. జతపరచండి

| | |
|---|---|
| 1. సంయుక్త వాక్యం | అ) వాక్య నిబంధనలు |
| 2. సంశ్లిష్ట వాక్యం | ఆ) సామాన్య వాక్యం |
| 3. రాముడు ధర్మ స్వరూపుడు | ఇ) బుద్ధిమంతులు చదువుకుని బాగుపడతారు |
| 4. యోగ్యత, ఆకాంక్ష, ఆసత్తి | ఈ) క్రియా రహిత వాక్యం |
| 5. వ్యాసుడు భారతం రాశాడు | ఉ) సమ ప్రాధాన్యంగల రెండు లేక అంతకంటే ఎక్కువ వాక్యాలు ఉంటాయి |

## VI. ప్రాజెక్టు పని

1. కొన్ని సామాన్య వాక్యాలు రాసి, వాటిని సంశ్లిష్ట, సంయుక్త వాక్యాలుగా మార్చండి.

**ఈ ప్రశ్నావళి రచయిత : శ్రీ జి.రామచంద్రరావు**

❖ ❖ ❖

# 3 ఛందస్సు

## I. బహుళైచ్ఛిక ప్రశ్నలు

సరైన సమాధానాల్ని కుండలీకరణాలలో గుర్తించండి.

1. గణాలు ఎన్ని రకాలు? ( )

   అ) ఒకటి ఆ) రెండు ఇ) మూడు ఈ) నాలుగు

2. సూర్య గణాలు ఏవి? ( )

   అ) నగ ఆ) నల ఇ) గల ఈ) లగ

3. 'య' గణం యొక్క గురు, లఘువు లేవి? ( )

   అ) UUI ఆ) IIU ఇ) IUU ఈ) UII

4. పద్యాలు ప్రధానంగా ఎన్ని రకాలు? ( )

   అ) రెండు ఆ) మూడు ఇ) నాలుగు ఈ) ఐదు

5. ఉపజాతుల్లో లేని నియమం ఏది? ( )

   అ) ప్రాస ఆ) ప్రాస యతి ఇ) ప్రాస నియమం ఈ) యతి మైత్రి

6. క్రింది వాటిలో దేన్ని శార్దూలం అంటారు? ( )

   అ) పులి ఆ) పెద్ద పులి ఇ) ఏనుగు ఈ) పెద్ద ఏనుగు

7. ఇంద్ర గణాలు ఎన్ని? ( )

   అ) రెండు ఆ) ఎనిమిది ఇ) ఆరు ఈ) నాలుగు

8. క్రింది వాటిలో ముత్యాలసరాలకు మూలాలు ఎందులో కనిపిస్తున్నాయి? ( )

   అ) వృషభగతి రగడ ఆ) భామినీ షట్పది ఇ) అ, ఆ ఈ) ఏవీ కావు

9. 'ర' గణం యొక్క గురు, లఘువులేవి? ( )

   అ) IUI ఆ) UIU ఇ) IUU ఈ) UII

10. మత్తేభంలో గణాలు తెలపండి? ( )

    అ) మ,స,జ,స,త,త,గ ఆ) స,భ,ర,న,మ,య,వ

    ఇ) న,జ,భ,జ,జ,జ,ర ఈ) భ,ర,న,భ,భ,ర,వ

11. 'గొనకొని వీఁడు నీకును శకుంతలకుం బ్రియనందనుండు సే' – ( )
అనే పద్య పాదంలోని ఛందస్సు ఏది?
అ) ఉత్పలమాల ఆ) మత్తేభం ఇ) శార్దూలం ఈ) చంపకమాల

12. 'ఉత్పలమాల' లోని యతిమైత్రి ఎన్నో అక్షరం? ( )
అ) 14 ఆ) 13 ఇ) 10 ఈ) 11

13. చతుర్మాత్రా గణాలు గల పద్యమేది? ( )
అ) ముత్యాల సరాలు ఆ) కందం ఇ) ద్విపద ఈ) సీసం

14. శార్దూలం పద్య పాదంలో గల అక్షరాలెన్ని? ( )
అ) 19 ఆ) 20 ఇ) 21 ఈ) 22

15. క్రింది వానిలో సంయుక్తాక్షరాల సమూహం ఏది? ( )
అ) క్క, ర్ర, త్త ఆ) మ్మ, గ్ర, మ్య ఇ) ప్ల, క్ర, ర్య ఈ) చ్య, వ్వ, మ్ర

16. క్రింది వానిలో ద్విత్వాక్షరాల సమూహం ఏది? ( )
అ) ర్ర, క్త, మ్మ ఆ) క్క, క్ర, కో ఇ) చ, ప్ప, మ్య ఈ) త్త, మ్మ, య్య

17. సున్నాతో కూడిన అక్షరం ఏమవుతుంది? ( )
అ) లఘువు ఆ) గురువు ఇ) ప్లుతం ఈ) అన్నీ

18. క్రింది వానిలో జాతి పద్యమేది? ( )
అ) కందం ఆ) ఆటవెలది ఇ) సీసం ఈ) ముత్యాలసరం

19. కంద పద్యంలో 2,4 పాదాల చివర విధిగా ఏముండాలి? ( )
అ) నలము ఆ) జ గణం ఇ) లఘువు ఈ) గురువు

20. క్రింది వానిలో వృత్త పద్యమేది? ( )
అ) కందం ఆ) ఆటవెలది ఇ) మత్తేభం ఈ) ద్విపద

21. 'విపరీత ప్రతిభాష లేమిటికి నుర్వీనాథ! యీ పుత్ర గా' – ( )
పద్య పాదంలోని యతిమైత్రి ఎన్నో అక్షరం?
అ) 10 ఆ) 11 ఇ) 13 ఈ) 14

22. మత్తేభం పద్య పాదంలోని అక్షరాలెన్ని? ( )
అ) 20 ఆ) 21 ఇ) 19 ఈ) 22

23. క్రింది వానిలో ఉపజాతి పద్యమేది? ( )
అ) కందం ఆ) ఆటవెలది ఇ) మత్తేభం ఈ) ద్విపద

24. ఉత్పలమాల పద్య పాదంలో అక్షరాలెన్ని? ( )

అ) 20 ఆ) 21 ఇ) 19 ఈ) 22

25. 'తమ్ముని గూడి పుణ్య గుణధాముఁడు, రాముఁడు వచ్చి మాల్యవం' - ( )
పద్య పాదంలోగల ఛందస్సు ఏది?

అ) చంపకమాల ఆ) ఉత్పలమాల ఇ) మత్తేభం ఈ) శార్దూలం

## II. ఒక్కమాటలో జవాబులు రాయండి

1. యతికి గల ఇతర పేర్లు తెలుపండి?
2. రెండు పాదాలు గల ఛందస్సును ఏమంటారు?
3. ఉపగణాల కోవలోకి వచ్చే గణాలు రాయండి
4. యతి అని దేనిని అంటారు?
5. చిన్న పద్యం అయినప్పటికీ ఎక్కువ లక్షణాలు గలదేది?
6. ప్రాస అని దేనిని అంటారు?
7. ముత్యాలసరాలు ఛందస్సును ప్రవేశ పెట్టినవారు ఎవరు?
8. ఉత్పలమాల పద్యపాదంలో గణాలు రాయండి?
9. ప్రాసయతి అంటే ఏమిటి?
10. 'భావమూహించి, తన్ను నా దేవి యాత్మ' - పద్యంలోని ఛందస్సు తెలుపండి?
11. శార్దూలం పద్య పాదంలోని గణాలు రాయండి?
12. యతిమైత్రి అంటే ఏమిటి?
13. మాత్రాగణాలతో ఏర్పడిన ఛందోపద్యం ఏది?
14. చంపకమాల పద్య పాదంలో అక్షరాల సంఖ్య తెలపండి?
15. 'తోక ముత్యాలసరం' అంటే ఏమిటి?
16. 'ఎత్తు గీతి' అని దేనిని అంటారు?
17. సీస పద్యంలో యతిమైత్రిని తెలుపండి?
18. ప్రధానమైన పద్యాల రకాలు తెలుపండి?
19. 'తోక ముత్యాలసరాలు' గల ఖండిక ఏది?

## III. తప్పొప్పులను గుర్తించండి

1. ద్విపదలో 1 – 4 గణాల మొదటి అక్షరాలకు యతిమైత్రి చెల్లుతుంది.

2. శార్దూలం అన్నా, శార్దూల విక్రీడితం అన్నా ఒకటే.

3. ప్రాసనియమం గల ద్విపదను మంజరీ ద్విపద అంటారు.

4. ఆటవెలదిలో 1 – 4 గణాల మొదటి అక్షరాలకు యతిమైత్రి చెల్లుతుంది.

5. కంద పద్యంలో బేసి సంఖ్యగల గణాలలో 'జ' గణం ఉండాలి.

## IV. ఖాళీలను పూరించండి

1. మాత్ర అనగా ........................................

2. ప్రధాన గణాలు ఎన్ని ................................

3. ఉత్పలమాల అంటే ................................... అని అర్థం.

4. దీర్ఘాక్షరాలన్నీ ........................................

5. .................................... ఆటవెలది గణాలు

6. గణాలు ................................ తో ఏర్పడతాయి.

7. పద్యలక్షణాలను వివరించే శాస్త్రం ....................................

8. మత్తేభాన్ని .................................... అని కూడా అంటారు.

9. .................................. ఇవి కంద పద్య లక్షణాలు

10. ఛందస్సులో ......................................... అంతర్గతంగా ఉంటుంది.

11. నిర్ణీతమైన ......................................... కూర్పుతో పద్య పాదాలు ఏర్పడతాయి.

12. చంపకమాల అంటే ............................... అని అర్థం.

13. .................................... ఇవి తేటగీతి గణాలు.

14. ........................ స్ఫూర్తితో ముత్యాలసరాలు ఛందస్సును కూర్చినట్లు గురజాడ చెప్పుకున్నారు.

15. లగ మును ............................ అని కూడా అంటారు.

16. సీస పద్య గణాలు ..................................

17. ........................... ను 'U' తో సూచిస్తారు.

18. ........................... రాసినవాడే కవి.

19. యతిమైత్రి ..................................... తోను కలిసి ఉంటుంది.

20. నాలుగు పాదాలు కంటే ఎక్కువ పాదాలు గల ఉత్పలమాలను ....................... అంటారు.

21. ద్విపద ఛందస్సు .......................... కవిత్వానికి చెందనది.

22. ముత్యాలసరాలు ఛందస్సు ............................. సంవత్సరంలో గురజాడ రాశారు.

23. కందంలో ఆరవ గణం ............................ ఉండాలి.

24. శ్రీనాథుడు ............................... ను మంజరీ ద్విపదలో రాశాడు.

## V. జతపరచండి

**I.**

| | |
|---|---|
| 1. భ | అ) IUI |
| 2. జ | ఆ) UUU |
| 3. మ | ఇ) III |
| 4. న | ఈ) IIU |
| 5. స | ఉ) UII |

**II.**

| | |
|---|---|
| 1. సల | అ) IU |
| 2. నగ | ఆ) UI |
| 3. గగ | ఇ) IIIU |
| 4. హ | ఈ) UU |
| 5. వ | ఇ) IIUI |

## VI. ప్రాజెక్టు పని

1. పాఠ్య పుస్తకంలోనే కాక; ఇతర పుస్తకాలలో ఉన్న పద్య పాదాల ఛందస్సును కూడా గుర్తించండి.

2. ఛందస్సును ఉపయోగించి పద్య రచనకు ప్రయత్నించండి.

**ఈ ప్రశ్నావళి రచయిత్రి : డా॥ బి. సుబ్బరత్నం**

❖ ❖ ❖

# 4 అలంకారాలు

## I. బహుళైచ్ఛిక ప్రశ్నలు

సరైన సమాధానాల్ని కుండలీకరణాలలో గుర్తించండి.

1. 'ఆ ఏనుగు నడగొండయో అన్నట్లుంది' లోని అలంకారమేది? ( )
   అ) స్వభావోక్తి ఆ) అర్థాంతరన్యాసం ఇ) ఉత్ప్రేక్ష ఈ) ఉపమాలంకారం
2. 'మా అమ్మ భూదేవిలా గొప్ప సహనవంతురాలు' లోని అలంకారమేది? ( )
   అ) స్వభావోక్తి ఆ) అర్థాంతరన్యాసం ఇ) ఉత్ప్రేక్ష ఈ) ఉపమాలంకారం
3. అలంకారాలు ఎన్ని రకాలు? ( )
   అ) ఒకటి ఆ) రెండు ఇ) మూడు ఈ) నాలుగు
4. 'అమ్మ చూపించే ప్రేమ ప్రేమ' లోని అలంకారమేది? ( )
   అ) స్వభావోక్తి ఆ) లాటానుప్రాస ఇ) అంత్యానుప్రాస ఈ) రూపకం
5. 'అతడు చేసిన తప్పుకి పశ్చాత్తాపాగ్నిలో కాలిపోతున్నాడు' లోని అలంకారమేది? ( )
   అ) స్వభావోక్తి ఆ) రూపకం ఇ) అతిశయోక్తి ఈ) అర్థాంతరన్యాసం
6. శబ్దాలంకారాలు ప్రధానంగా ఎన్ని రకాలు? ( )
   అ) ఒకటి ఆ) రెండు ఇ) మూడు ఈ) నాలుగు
7. అనుప్రాస ఎన్ని రకాలు? ( )
   అ) ఒకటి ఆ) రెండు ఇ) మూడు ఈ) నాలుగు
8. 'కాలువలన్నియు గలగల పారెను' లోని అలంకారమేది? ( )
   అ) వృత్త్యనుప్రాస ఆ) ఛేకానుప్రాస ఇ) లాటానుప్రాస ఈ) అంత్యానుప్రాస
9. 'సర్వదా విచారింపని పని చేయరాదు' లోని అలంకారమేది? ( )
   అ) లాటానుప్రాస ఆ) అంత్యానుప్రాస ఇ) ఛేకానుప్రాస ఈ) వృత్త్యనుప్రాస
10. 'విభవ దేవేంద్ర వీరకామ నరేంద్ర' లలోని అలంకారమేది? ( )
    అ) అంత్యానుప్రాస ఆ) లాటానుప్రాస ఇ) వృత్త్యనుప్రాస ఈ) ఛేకానుప్రాస

11. కావ్యంలోని అలంకారాలకు ఎన్ని ముఖ్య ప్రయోజనాలున్నాయి? ( )

అ) ఒకటి ఆ) రెండు ఇ) మూడు ఈ) నాలుగు

12. 'సంసార సాగరం' లోని అలంకారమేది? ( )

అ) ఉపమ ఆ) స్వభావోక్తి ఇ) రూపకం ఈ) అతిశయోక్తి

13. 'మా వీధిలో ఒకాయన తాటిచెట్టంత పొడవు' లోని అలంకారమేది? ( )

అ) ఉపమ ఆ) స్వభావోక్తి ఇ) రూపకం ఈ) అతిశయోక్తి

14. 'నీలమేఘచ్ఛాయ బోలు దేహమువాడు ( )
దవళాబ్జ పత్ర నేత్రములవాడు...పద్యం' లోని అలంకారమేది?

అ) ఉపమ ఆ) స్వభావోక్తి ఇ) రూపకం ఈ) అతిశయోక్తి

## II. ఒక్కమాటలో జవాబులు రాయండి

1. 'నందనందన నీకు వంద వందనాలు' లోని అలంకారం తెలపండి?

2. 'అనుగు భూపతి పుత్ర',
'అంచిత గాత్ర' లోని అలంకారం ఏది?

3. 'అర్థాంతరన్యాసం' లక్షణం తెలపండి?

4. 'ఆమె ముఖము పద్మమేమో' లోని అలంకారం ఏది?

6. 'చిటపట చినుకులు పటపట కురిసెను' లోని అలంకారం తెలపండి?

7. 'నిడుద పెన్నెరి వెణి జడలుగా సవరించి మలిన జీర్ణాంబరంబొలియగట్టి...' లోని అలంకారం తెలపండి?

8. 'ఉపమాలంకారం' లక్షణం రాయండి?

9. అడిదం సూరకవి రాసిన గ్రంథమేది?

10. ఒకే హల్లు పలుమార్లు వచ్చినట్లైతే అది ఏ అలంకారం?

11. 'కందర్ప దర్ప హర సుందర దరహాస రుచులు' లోని అలంకారం తెలపండి?

12. 'అంత్యానుప్రాస' లక్షణం రాయండి?

13. ఉపమేయ ఉపమానాల ధర్మ సామ్యాన్ని కలిపే ఒక అవ్యయ పదాన్ని తెలపండి?

14. 'దేవదేవుని చింతించు దినము దినము' లోని అలంకారమేది?

15. అడదం సూరకవి ఎన్ని అర్థాలంకారాలను పేర్కొన్నాడు?

16. కువలయానంద కవి గరిష్ఠంగా ఎన్ని అర్థాలంకారాలను ప్రస్తావించాడు?

17. 'చుక్కలు తలపూవులుగా...' లో అలంకారమేది?

18. 'తాను తన నీడ నీళ్ళులలో నేర్పడ జూచునట్లు...' లోని అలంకారమేది?

## III. తప్పొప్పులను గుర్తించండి.

1. ఒక వస్తువు యొక్క స్థితిని, గుణాన్ని లేదా స్వభావాన్ని ఉన్నదాని కంటే ఎక్కువగా వర్ణిస్తే అది స్వభావోక్తి. (తప్పు / ఒప్పు)
2. విశేషాన్ని సామాన్య వాక్యం చేత సమర్థిస్తే అది అర్థాంతర న్యాసాలంకారం (తప్పు / ఒప్పు)
3. 'శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ' లో ఛేకానుప్రాస అలంకారం ఉంది. (తప్పు / ఒప్పు)
4. 'ఇలా తలంలో హేమం పిండగ', 'జగానికంతా సౌఖ్యం నిండగ..' అనే పాదాలలో గల అలంకారం వృత్యనుప్రాస. (తప్పు / ఒప్పు)
5. 'చంద్రాలోకం' లో గ్రంథ కర్త అర్థాలంకారాల గురించి చెప్పాడు. (తప్పు / ఒప్పు)

## IV. ఖాళీలను పూరించండి

1. అనుప్రాస అంటే ..........................................................................
2. ఉపమేయాన్ని వర్ణించడానికి దేన్నయితే పోలికగా తీసుకొస్తామో అది ....................................
3. '............................ఇతి అలంకారః' అని అలంకార శబ్దానికి సంస్కృతంలో వ్యుత్పత్తి.
4. 'అంత్యానుప్రాస'కు ఉదాహరణ............................
5. ధర్మ సామ్యాన్ని బట్టి ఉపమేయాన్ని ఉపమానంగా ఊహించినట్లైతే అది...............................
6. భావాన్ని సులభంగా అర్థం అయ్యేటట్లు చేయడాన్ని ..................................అంటారు.
7. .............................. అలంకారాలు శబ్దం ప్రధానంగా కలవి.
8. ఒక హల్లు పలుమార్లు రావడాన్ని ......................................... అంటారు.
9. 'రుద్రమ్మ చండీశ్వరీ దేవి' ఇది ........................................ అలంకారం.
10. 'ఒడలందెల్ల విభూతిపూత, పులితోలొడ్డాణ, మల్లాడు కెంజడ...' పద్యంలో............ అలంకారం ఉంది.
11. అర్థాలంకారాలు ............................ ప్రధానంగా కలవి.
12. ఉపమాలంకారాన్ని ................................ అని కూడా అంటారు
13. అర్థభేదం లేకుండా, తాత్పర్య భేదం కలిగిన పదాలు వెనువెంటనే వస్తే అది ..................అవుతుంది.
14. అలంకారాలు కావ్య .............................. రెట్టింపు చేస్తాయి.

15. ఉపమేయానికీ ఉపమానానికీ అభేదం చెప్పినట్లయితే దానిని ............................ అంటారు.

16. ఉపమ అంటే .................................. అని అర్థం.

17. ఇవి .................................... అర్థాన్ని ఆశ్రయించి ఉంటాయి.

18. ఉపమానం అంటే ...............................................

19. 'చక్రహస్తుని ప్రకటించు చదువు చదువు' లోని అలంకారం ...............................

20. దీనిని ................................... సమాన ధర్మం అంటారు.

21. 'ఏల యెఱుకలేని యితరులయట్లు ...తప్పు బలుక నగునె ధార్మికులకు పద్యంలోని అలంకారం .........

## V. జతపరచండి

| | |
|---|---|
| 1. ఉత్ప్రేక్ష | అ) హల్లుల పునరుక్తి |
| 2. రూపకం | ఆ) సమర్థించుట |
| 3. అర్థాంతరన్యాసం | ఇ) ఊహ |
| 4. అనుప్రాస | ఈ) పుత్ర, గాత్ర |
| 5. అంత్యానుప్రాస | ఉ) అభేదం |

## VI. ప్రాజెక్టు పని

1. పాఠ్య పుస్తకంలోని వివిధ పద్యాల్లోగల అలంకారాల సౌందర్యాతిశయాన్ని గ్రహించండి.

2. వివిధ శబ్దాలంకారాలను ప్రయోగిస్తూ కొన్ని సొంత వాక్యాలు రాయండి.

3. అంత్యానుప్రాస, స్వభావోక్తి లాంటి అలంకారాలకు మీ సొంత ఉదాహరణలు రాయండి.

**ఈ ప్రశ్నావళి రచయిత : డా॥ బి. సుబ్బరత్నం**

❖ ❖ ❖

# ఉపవాచకం


| | | |
|---|---|---|
| 1. | గవేషణ | 55 - 56 |
| 2. | తెరిచిన కళ్ళు | 57 - 59 |
| 3. | ఆశ ఖరీదు అణా | 60 - 62 |

# 1 గవేషణ



- శ్రీశ్రీ

## పాఠ్యభాగం - సంక్షిప్త పరిచయం

ఈ పాఠ్యభాగం రచయిత శ్రీశ్రీ (30.04.1910-15.06.1983). వీరి పూర్తి పేరు శ్రీరంగం శ్రీనివాసరావు. పీడిత వర్గం పక్షాన నిలబడి, పీడక వర్గంపై అక్షరయుద్ధం ప్రకటించిన శ్రీశ్రీ ప్రముఖ అభ్యుదయకవి, రచయిత. మహాప్రస్థానం, ఖడ్గసృష్టి, మరో ప్రస్థానం, మరో ప్రపంచం (నాటికలు), చరమరాత్రి (కథలు) వంటివి వీరి ప్రసిద్ధ రచనలు.

ప్రస్తుత పాఠ్యభాగం 'మరో ప్రపంచం' నాటికల సంపుటిలోనిది. గవేషణ అంటే 'వెదకుట' అని అర్థం. దేవతల పొరబాటు వల్ల శరీరాన్ని కోల్పోయిన ఆత్మ తిరిగి తనకు కావలసిన శరీరం కోసం వెదకడం; ఈ విషయమై న్యాయమూర్తితో, ధర్మ దేవతతో వాదించి; తిరిగి మానవ శరీరాన్ని పొందడం ఈ పాఠ్యభాగం సారాంశం. సమాజంలో ఉన్న అవినీతి, లంచగొండి తనం వంటివి మనిషిని ఒకొక్కసారి సంకట పరిస్థితుల్లోకి నెడతాయి. అలాంటి పరిస్థితుల్లో కార్య సాధకులైనవారు వాటిని ఎలా ఎదుర్కోవాలో, ఎలా నెగ్గుకు రావాలో విద్యార్థులకు తెలియచేయడం ఈ పాఠ్యభాగం ఉద్దేశం.

## I. బహుళైచ్ఛిక ప్రశ్నలు

సరైన సమాధానాల్ని కుండలీకరణాలలో గుర్తించండి.

1. 'కష్టజీవికి ఇరువైపులా నిలిచే వాడే కవి' అన్నది ఎవరు? ( )

   అ) కృష్ణశాస్త్రి. ఆ) శ్రీశ్రీ. ఇ) సినారె. ఈ) రావూరి భరద్వాజ

2. శ్రీశ్రీ ఏ సంవత్సరంలో కీర్తిశేషులయ్యారు? ( )

   అ) 1983 ఆ) 1984 ఇ) 1985 ఈ) 1986

3. 'గవేషణ' అనే మాటకు అర్థం ఏమిటి? ( )

   అ) గుర్తించుట ఆ) వెదకుట ఇ) మరణించుట ఈ) నవ్వుట

4. మానవుడు ఎవరిని చూపించమని అడిగాడు? ( )

   (అ) ఇంద్రుణ్ణి ఆ) బ్రహ్మని ఇ) విష్ణువుని ఈ) ధర్మదేవతను

5. మానవుడి ఆత్మ చివరిగా ఎవరి శరీరంలోకి ప్రవేశించింది? ( )

   అ) మృత శిశువులోకి ఆ) గబ్బిలంలోకి ఇ) సర్పంలోకి ఈ) కప్పలోకి

## II. ఒక్కమాటలో జవాబులు రాయండి

1. ఎనిమిదేళ్ల నాటికే శ్రీశ్రీ ఎటువంటి పద్యం రాసే ప్రయత్నం చేశాడు?
2. మీకు తెలిసిన శ్రీశ్రీ రాసిన మూడు నాటికల పేర్లను తెలపండి?
3. స్వర్గ నరకాలను గురించి ఒకటవ మృత్యుదూతఏమన్నాడు?
4. మరో ప్రపంచపు న్యాయస్థానంలో న్యాయదేవత ఎవరు?
5. ఈ పాఠ్యభాగంలోని మానవుడికి భూమ్మీద ఇంకా ఎంత ఆయుర్దాయం ఉంది?

## III. తప్పొప్పులను గుర్తించి రాయండి.

| | |
|---|---|
| 1. శ్రీశ్రీ పూర్తి పేరు శ్రీరంగం శ్రీనివాసరావు. | (తప్పు / ఒప్పు) |
| 2. శ్రీశ్రీ రచనా ప్రస్థానం భావకవిత్వంతో మొదలైంది. | (తప్పు / ఒప్పు) |
| 3. 'అధికంగా మాట్లాడకు.ఆజ్ఞలను ఉల్లంఘించకు' అని 1వ మృత్యుదూత అన్నాడు. | (తప్పు / ఒప్పు) |
| 4. త్రికరణాలు అనగా..మనస్సు, వాక్కు, కర్మ. | (తప్పు / ఒప్పు) |
| 5. 'గవేషణ' పాఠంలో మానవుడి ఆత్మ మొదటగా గబ్బిలంలోకి ప్రవేశించింది. | (తప్పు / ఒప్పు) |

## IV. ఖాళీలను పూరించండి

1. 'గవేషణ' పాఠంలో మానవుడు.............................. సంవత్సరాల వయసులో చనిపోయాడు.
2. పురోగమన శీలమైన ............................................... వెనక్కి మళ్ళించలేము.
3. దేవాధి దేవులు కూడా నేను చచ్చిపోయానా? మీకేం మతి పోయిందా? అని......................అన్నాడు.
4. మానవుడా! ......................................... క్షమాపణ కోరుకుంటున్నారు. క్షమించవూ?
5. 'గవేషణ' పాఠంలో మానవుడిని న్యాయమూర్తి సమక్షానికి......................తీసుకెళ్లాడు.

## V. జతపరచండి

| | | |
|---|---|---|
| 1. | ప్రభవ | అ) నవ్విన వ్యక్తి |
| 2. | శ్రీశ్రీ | ఆ) సున్నితమైన హాస్య నాటిక |
| 3. | ఆనందం | ఇ) అమ్మాయి |
| 4. | మృత శిశువును కన్నది | ఈ) శ్రీశ్రీ తొలిరచన. |
| 5. | గవేషణ | ఉ) అభ్యుదయ కవి |

## VI. ప్రాజెక్టు పని

1. శ్రీశ్రీ సాహిత్య ప్రస్థానం గురించి తెలుసుకొని రాయండి.
2. నాటిక, నాటకం వీటి మధ్యగల తేడాలను తెలుసుకోండి.


**ఈ ప్రశ్నావళి రచయిత : శ్రీ జి.రామచంద్రరావు**

❖ ❖ ❖

## 2

# తెరిచిన కళ్ళు

- ఆత్రేయ



## పాఠ్యభాగం - సంక్షిప్త పరిచయం

ఈ పాఠ్యభాగం రచయిత ఆత్రేయ (07.05.1921-09.09.1989). వీరి అసలు పేరు కిళాంబి వెంకట నరసింహాచార్యులు. ఆత్రేయ అనేది కలం పేరు. సినిమా రంగంలో ఆత్రేయ 'మనసు' కవిగా సుప్రసిద్ధులు. అనేక ప్రక్రియల్లో అసంఖ్యాకంగా రచనలు చేశారు. వీరి నాటకాలు, నాటికలు తెలుగు నాటక రంగాన్ని పరిపుష్టం చేశాయి. ఎన్.జి.ఒ., పరివర్తన, కప్పలు వంటివి వీరి ప్రసిద్ధ నాటికలు.

ప్రస్తుత పాఠ్యభాగం 'తెరచిన కళ్ళు' నాటిక విద్య, జ్ఞానం వంటి విషయాలకు సంబంధించింది. ప్రస్తుత విద్యారంగంలో కార్పొరేటీకరణ సంస్కృతి పెరిగి పోయింది. వికసించవలసిన విద్యార్థుల మనసులు కుచించుకు పోతున్నాయి. స్వార్థ చింతన పెరిగిపోతూ ఉంది. ఈ నాటి విద్యార్థులు ఈ ప్రమాదంలో మరింతగా కూరుకు పోకుండా ఉండటం కోసం; భవిష్యత్తులో మానవీయ విలువలతో కూడిన మంచి సమాజ నిర్మాణం కోసం వారి కళ్ళు తెరిపించడం ఈ పాఠ్యభాగం ఉద్దేశం.

## I. బహుళైచ్ఛిక ప్రశ్నలు

సరైన సమాధానాల్ని కుండలీకరణాలలో గుర్తించండి.

1. ఆచార్య ఆత్రేయ ఎప్పుడు జన్మించారు? ( )

   అ) 05.07.1921 ఆ) 07.05.1921

   ఇ) 05.07.1910 ఈ) 05.07.1910

2. ఆత్రేయ ఎన్నో ఏట రంగస్థల నటుడిగా రంగమెక్కారు? ( )

   అ) 15 ఆ) 8 ఇ) 18 ఈ) 5

3. వందల సార్లు ప్రదర్శించబడిన ఆత్రేయ నాటకమేది? ( )

   అ) ఎన్.జి.ఒ ఆ) పరివర్తన ఇ) కప్పలు ఈ) అ,ఆ

4. నాటక కళా పరిషత్తు బహుమతులు పొందిన ఆత్రేయ నాటకాలు. ( )

   అ) కప్పలు ఆ) ఎన్.జి.ఒ ఇ) పరివర్తన ఈ) ఆ, ఇ

5. విద్యను వారసత్వ సంపదగా భావించిన వారు? ( )

అ) సత్యం ఆ) సుదర్శన్ ఇ) భర్త ఈ) భార్య

6. బాణసంచా కాలుస్తూ కళ్ళు పోగొట్టుకున్నది ఎవరు? ( )

అ) పిల్లవాడు ఆ) తల్లి ఇ) భర్త ఈ) భార్య

7. 'కళ్లుకాయలు కాచినా, పూలు పూచినా ఏం పర్వాలేదులే' అని అన్న దెవరు? ( )

అ) భార్య ఆ) డాక్టరు భార్య ఇ) డాక్టరు ఈ) సత్యం

8. 'వైద్య విద్యా నైపుణ్యం' శాస్త్రంగా భావించింది ఎవరు? ( )

అ) డాక్టరు సుదర్శన్ ఆ) సత్యం ఇ) పిల్లవాడు ఈ) డాక్టరు భార్య

9. వైద్య విద్య నేర్పితే వచ్చేది కాదు, అదంతా స్వయం ప్రతిభ వల్ల వస్తుందని అన్నదెవరు? ( )

అ) సత్యం ఆ) డాక్టరు భార్య ఇ) డాక్టరు సుదర్శన్ ఈ) పిల్లవాడు

## II. ఒక్కమాటలో జవాబులు రాయండి

1. ఆచార్య ఆత్రేయ ఎక్కడ జన్మించారు?
2. ఆత్రేయ తల్లిదండ్రు లెవరు?
3. ఆత్రేయ స్వగ్రామమేది?
4. ఆత్రేయ చదువు కొనసాగకపోవడానికి కారణమేంటి?
5. 'లక్షల జనానికి చూపిచ్చారే, మీకే చూపు లేకుండా చేశాడా భగవంతుడు?' అని బాధపడ్డదెవరు?
6. ఆత్రేయ ఏయే రంగాలలో తనదైన ముద్ర బలంగా వేశారు?
7. 'పాపకు పాపవేసి కుట్టాను' అన్నప్పుడు అది ఫలిస్తే ఏం జరుగుతుందని డాక్టరు భార్య చెప్పింది?
8. 'నా పూజ ఫలించింది' అని అన్న దెవరు?
9. డాక్టరు సుదర్శన్ వైద్య నైపుణ్యం గురించి సత్యం ఏం చెప్పాడు?
10. సత్యం కంటి వైద్య నైపుణ్యం నేర్చుకోవడానికి ఏమి చేసాడు?

## III. తప్పొప్పులను గుర్తించండి

1. 'కళ్ళులేని కబోదులు కొందరు, కళ్లుండీ కనజాలరు ఎందరో' అని సత్యం అన్నాడు. (తప్పు / ఒప్పు)

2. ఆత్రేయ మాటలు, పాటలు చలన చిత్ర ప్రేక్షకులను కేరింతలు కొట్టించాయి. (తప్పు / ఒప్పు)

3. ఆత్రేయ నెల్లూరులోని జిల్లా మున్సప్ కోర్టులోనూ, తిరుత్తణి సెటిల్మెంట్ ఆఫీసులోను క్లర్కుగా పనిచేసారు. (తప్పు / ఒప్పు)

4. ఆత్రేయ చిత్తూరు, రాయవెలూరులో చదువుకోలేదు. (తప్పు / ఒప్పు)

5. పుట్టుగుడ్డివాడికి సైతం కళ్ళు తెప్పించగల సమర్థుడు డాక్టర్ సుదర్శన్. (తప్పు / ఒప్పు)

6. విద్యార్థికి నేత్ర జ్ఞానంతో పాటు మనోనేత్ర జ్ఞానాన్ని ఈ పాఠం పెంపొందిస్తుంది. (తప్పు / ఒప్పు)

## IV. ఖాళీలను పూరించండి

1. ఆచార్య ఆత్రేయ అసలు పేరు ...........................
2. ఆత్రేయ అనేది వీరి ....................................... పేరు.
3. ఆత్రేయకు చిన్నప్పటి నుంచి .................................. పిచ్చి.
4. ఆత్రేయ నెల్లూరు నుంచి వెలువడే ..................... పత్రికకు సహాయ సంపాదకుడిగా పనిచేశారు.
5. ఆత్రేయ .................... కళా పరిషత్తులో వేతన కార్యదర్శిగా పనిచేసారు.
6. ఆత్రేయ .................... కవిగా ముద్ర పడ్డాడు.
7. 'చూపుంటేనే లోకం, అది లేకుంటే శోకం' అని ........................... అన్నాడు.
8. 'పదిమందికి పంచవలసినవి. ఆ పని చేయకపోతే అవి .........................' అవుతాయి.
9. నేత్ర చికిత్సలో ........................ ప్రపంచ విఖ్యాతి పొందినవారు

## V. జతపరచండి

| | |
|---|---|
| 1. డాక్టర్ సుదర్శన్ | అ) నాటిక |
| 2. సత్యం | ఆ) 2వ రోగి |
| 3. పిల్లవాడు | ఇ) డాక్టర్ సహాయకుడు |
| 4. భర్త | ఈ) 1 వ రోగి |
| 5. తెరచిన కళ్ళు | ఉ) కళ్ళ డాక్టరు |

## VI. ప్రాజెక్టు పని

1. 'విద్య, జ్ఞానం బంగారం లాంటివి మెరుగు పెట్టెకొద్దీ అవి మరింత ప్రకాశిస్తాయి'. అని తెలుసుకున్న విద్యార్థులు ఎలా మెలగాలో తెలుసుకోండి.
2. విద్య గొప్పతనం గ్రహించి విద్యార్థిగా మీ బాధ్యతలను గుర్తించండి.
3. మానవీయ విలువలు గుర్తించి వాటిని జీవితంలో అనుసరించే ప్రయత్నం చేయండి.

**ఈ ప్రశ్నావళి రచయిత : డా॥ బి. సుబ్బరత్నం**

❖ ❖ ❖

# 3 ఆశ ఖరీదు అణా



**- గోరాశాస్త్రి**

## పాఠ్యభాగం – సంక్షిప్త పరిచయం

ఈ పాఠ్యభాగం రచయిత గోరా శాస్త్రి (03.10.1919–01.05.1982). వీరి పూర్తి పేరు గోవిందుని రామశాస్త్రి. ఆంగ్ల స్వతంత్ర, తెలుగు స్వతంత్ర, ఆంధ్రభూమి, దక్కన్ క్రానికల్ పత్రికలలో పనిచేశారు. నూరుకు పైగా నాటికలు రచించారు. ఆనంద నిలం, సెలవుల్లో దూర తీరాలు, ఆశ ఖరీదు అణా వంటివి వీరి నాటికల్లో ప్రముఖమైనవి. గోరా శాస్త్రి నాటికలన్నీ ఆశ ఖరీదు అణా, గోరాశాస్త్రి నాటికలు అనే పేర్లలో ప్రకటించబడ్డాయి.

ప్రస్తుత పాఠ్యభాగం 'ఆశ ఖరీదు అణా' సంపుటం లోనిది. చిన్న చిన్న విషయాలకే భావావేశాలకూ, బలహీనతలకూ లొంగి పోతూ యువత అనుచితమైన నిర్ణయాలు తీసుకుంటూ ఉంది. ఈ నేపథ్యంలో ఈనాటి విద్యార్థి లోకానికి జీవితం పట్ల ఆశనూ, భరోసానూ కల్పించడం ఈ పాఠ్యభాగం ఉద్దేశం.

## I. బహుళైచ్ఛిక ప్రశ్నలు

సరైన సమాధానాల్ని కుండలీకరణాలలో గుర్తించండి.

1. 'ఆశఖరీదు అణా' నాటిక రచయిత ఎవరు? ( )

   అ) శ్రీశ్రీ ఆ) ఆత్రేయ ఇ) రావి శాస్త్రి ఈ) గోరా శాస్త్రి

2. గోరాశాస్త్రి ఉద్యోగ ప్రస్థానం ఏ పత్రికలో ప్రారంభించాడు? ( )

   అ) ఆంధ్ర స్వతంత్ర ఆ) తెలుగు స్వతంత్ర ఇ) ఆంధ్రభూమి ఈ) దక్కన్ క్రానికల్

3. గోరాశాస్త్రి సంపాదకత్వం చేపట్టని పత్రిక ఏది? ( )

   అ) తెలుగు స్వతంత్ర ఆ) ఆంధ్రభూమి ఇ) దక్కన్ క్రానికల్ ఈ) ఉదయిని

4. గోరాశాస్త్రి నాటికల్లో ప్రధాన వస్తువు ఏది? ( )

   అ) సగటు మనిషి ఆ) రైతులు ఇ) కార్మికులు ఈ) ధనికులు

5. గోరాశాస్త్రి నాటికల్లో బాగా ప్రాచుర్యం పొందినవి ఏవి? ( )

   అ) ఆశఖరీదు అణా ఆ) ఆనంద నిలయం ఇ) దూర తీరాలు ఈ) పైవన్నీ

6. 'ఆశ ఖరీదు అణా' నాటిక ఉద్దేశం ఏమిటి? ( )

   అ) జీవితం పట్ల ఆశ ఆ) ధైర్యం ఇ) నిరాశా నిస్పృహలు తొలగించడం ఈ) పైవన్నీ

7. 'ఆశ ఖరీదు అణా' నాటికలో తాతతో సంభాషించే యువకుడు? ( )

అ) నిరుద్యోగి ఆ) ఒంటరివాడు ఇ) ఉద్యోగి ఈ) అ, ఆ

8. 'ఆశ ఖరీదు అణా' నాటికలో పదవీ విరమణ చేసిన పాత్ర ఏది? ( )

అ) ఇందిర ఆ) కృష్ణవేణి ఇ) కృష్ణమూర్తి ఈ) తాత

## II. ఒక్కమాటలో జవాబులు రాయండి

1. గోరాశాస్త్రి పూర్తి పేరేమిటి?
2. కష్టాలు, కన్నీళ్ళు, సమస్యలతో సతమతమయ్యే వారికి వడ్డించిన విస్తరికానిది ఏది?
3. జీవితానికి ఏది పరిష్కారం కాదు?
4. ఇందిర, ఆనందలక్ష్మిల స్నేహితురాలు ఎవరు?
5. 'ఏం మనుషులంరా మనం? సగం చచ్చిన మనుషుల్ని గాని ప్రేమించలేం' అని ఎవరు ఎవరితో అన్నారు?
6. 'రాను రాను బతుకంటే అసహ్యం వేస్తుంది' అన్నదెవరు?
7. 'నేను ఏ నాడో రైలు కింద పడిపోయి ఉండవలసింది. ఇటువంటి వాటికి విరుగుడు కనిపెట్టాను' అన్నదెవరు?
8. 'కష్టాలు మరీ ఎక్కువైపోయి, భరించలేనంత దుఃఖం వస్తే వెంటనే కళ్ళు మూసుకుని నిద్రపో' అన్నదెవరు?
9. 'చావడానికి లక్ష కారణాలుంటే బతకడానికి కోటి కారణాలుంటాయి' అన్నదెవరు?
10. ఇందిర, ఆనంద లక్ష్మిల నాన్న ఎక్కడికి వెళ్ళాడు?

## III. ఖాళీలను పూరించండి

1. 'ఆశఖరీదు అణా' నాటికలో తాత............................సంవత్సరాలు ఉద్యోగం చేశాడు.
2. తాతకు............................మంది పిల్లలు.
3. తాత తొమ్మండుగురు సంతానం............................గదుల్లో నివసిస్తున్నారు.
4. కృష్ణవేణి ఉద్యోగం చేయడం వాళ్ళ ............................కు ఇష్టం లేదు.
5. 'నిద్రపో! దాన్ని మించిన..............................లేదు'.
6. తను సంసారాన్ని పోషించగలిగిన ఉత్తరక్షణం నన్ను .................... మానిపించేస్తానంటాడు.
7. కుటుంబం కోసం ఆ మాత్రం ............ చెయ్యలేవా అంటారు.
8. ఏది ఏమైనా బతకడంలో ఎంతో ..................... ఉంది.
9. ముందు మీ కందరికీ కావలసింది ....................
10. అవును మీ కందరికీ ................... నేర్పుతా నుండండి.

## III. తప్పొప్పులను గుర్తించండి

1. తాత ఇంకా నలుగురు కూతుళ్ళకి వివాహం చేయాలి. (తప్పు / ఒప్పు)
2. ఇందిర, ఆనందలక్ష్మిల అన్నయ్య పిరికివాడు. (తప్పు / ఒప్పు)
3. కృష్ణవేణి ఉద్యోగం చేయడం వాళ్ళ అన్నయ్యకు ఇష్టం లేదు. (తప్పు / ఒప్పు)
4. 'బతకడంలో ఎంతో మాధుర్యం ఉందని' తాత చెప్పాడు. (తప్పు / ఒప్పు)
5. 'ముందు మీకందరికీ కావలసింది ధైర్యం' అని కృష్ణవేణి చెప్పింది. (తప్పు / ఒప్పు)
6. 'ఆత్మహత్య చేసుకోవడం కంటే జీవించడంలో ఎంతో ఆనందం ఉందని' ఆశఖరీదు అణా నాటిక బోధిస్తుంది. (తప్పు / ఒప్పు)
7. 'నిరాశతో క్రుంగిపోతున్న వాళ్ళకు జీవితం పట్ల ఇంత ఆశనూ, ధైర్యాన్ని, జీవితోత్సాహాన్ని' ఈ నాటిక చిగురింపజేస్తుంది. (తప్పు / ఒప్పు)

## V. జతపరచండి

| | |
|---|---|
| 1. ఆశఖరీదు అణా | అ) పురుషాధిక్య భావజాలం కలవాడు |
| 2. కృష్ణవేణి అన్న | ఆ) భయస్తుడు |
| 3. యువకుడు | ఇ) కృష్ణవేణి |
| 4. ఇందిర, ఆనందలక్ష్మి | ఈ) గోరా శాస్త్రి |
| 5. ఇందిర ఆనందలక్ష్మిల అన్న | ఉ) నిరుద్యోగి |

## VI. ప్రాజెక్టు పని

1. ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచన వచ్చినప్పుడు దానినుండి ఎలా రక్షించుకోవాలో రాయండి.
2. అట్టడుగు స్థాయి నుండి ఎన్నో కష్టనష్టాలను భరించి గొప్ప వారైన మహాత్ముల జీవితాన్ని గురించి తెలుసుకోండి.

**ఈ ప్రశ్నావళి రచయిత : డా ॥ ఎ. సుబ్రహ్మణ్యం రెడ్డి**

❖ ❖ ❖